


నేటి దినపత్రిక సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 23 అక్టోబరు 2024 పేజీలు 8


# నిర్లక్ష్యం వద్దు.. స్పీడ్ పెంచండి

- పనితీరుతో ఎన్డీయే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి
- వికలాంగుల సర్టిఫికెట్లు పారదర్శకంగా మంజూరు చేయాలి
- మండల స్థాయిలో సదరన్ శిబిరాలను ఏర్పాటు చేయాలి
- అడిగిన వారందరికి ఉపాధి పనులు కల్పించేలా చర్యలు చేపట్టాలి
- ఈ-క్రాప్ పంట నమోదు తప్పనిసరి
- వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట నివేదికలను సిద్ధం చేయాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి
- ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి
- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి
- ప్రధాన శాఖలపై సమీక్ష, సమస్యలను లేవనెత్తిన ప్రజాప్రతినిధులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి స్వామి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, కందుకూరు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖలకు



సంబంధించిన అజెండా అంశాలపై చర్చించగా, పలువురు జడ్పిటిసి, ఎంపీపీలు పలు సమస్యలను మంత్రులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావడం జరిగింది.

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ రోజు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖలకు సంబంధించి అనేక అంశాలపై శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జడ్పిటిసి, ఎంపిపి సభ్యులు పలు సమస్యలను ప్రస్తావించడం జరిగిందని మంత్రి తెలిపారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారునికి అందేలా పని చేయాలని

మిగతా 3లో



- త్వరలోనే దొనకొండ పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశం
- విమానాశ్రయం అభివృద్ధిపై కేంద్రమంత్రితో చర్చలు
- పారిశ్రామికాభివృద్ధితో యువతకు ఉపాధి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## దొనకొండ పారిశ్రామికాభివృద్ధిపై చర్చలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రజల చిరకాల వాంఛ దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తీర్చేందుకు వడివడిగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా దొనకొండ విమానాశ్రయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పలువురు మంత్రులతో దొనకొండ విమానశ్రయం అభివృద్ధిపై చర్చించారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన డ్రోన్ సమ్మిట్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ



సమ్మిట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి రామ్మోహన్ నాయుడుతో విమానాశ్రయం అభివృద్ధిపై చర్చించారు. విమానాశ్రయ నిర్మాణం సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ సందర్భంగా దొనకొండ వెనుకబడిన ప్రాంతమని, వలసలను నివారించే లక్ష్యంతో విమానాశ్రయానికి కేటాయించిన 354 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పారిశ్రామికవాడగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని వివరించారు. ముఖ్యంగా పౌర విమానయాన అనుబంధ కేంద్రంగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని వినియోగించుకోవాలని, ఈ విధంగా పారిశ్రామిక అభివృద్ధికి

మిగతా 3లో

## వైద్యం కోసం వస్తే అవస్థలా..

- కలెక్టర్ సందర్శించినా మార్పు రాలేదు - కొద్దిపాటి వర్షానికే కారుతున్న ప్రభుత్వాసుపత్రి
- అదే కాంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టాలి
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: చిన్నపాటి వర్షానికే ప్రభుత్వ ఆసుపత్రి లీకులకు గురవుతోంది... కలెక్టర్ సందర్శించినా మార్పు రాలేదని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఒంగోలులోని పాత జెడ్పీ కార్యాలయంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పలు విషయాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. చిన్నపాటి వర్షానికి నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి వర్షానికి కారుతోందని చెప్పారు. దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత లోపంతో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ ఆసుపత్రి నిర్మాణం



చేపట్టాలని, ఆ కాంట్రాకర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి, అదే కాంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టాలన్నారు. కలెక్టర్ కుడా ఆసుపత్రిని విజిట్ చేశారు కానీ ఎటువంటి మార్పు లేదన్నారు. గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్సుకి కొత్తగా డ్రైవర్ కేటాయించాలి, ఇక ప్రస్తుత అంబులెన్సు డ్రైవర్ రెండు నెలలో రిటైర్డ్ అవుతున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లెడ్ల కొరత ఉంది, అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో బ్లెడ్ నిల్వలు పెంచాలన్నారు. మరో మత్తు డాక్టర్‌ని గిద్దలూరు ఆసుపత్రికి కేటాయించాలని కోరారు. ఆసుపత్రిలో డాక్టర్స్ కొరత ఉంది, డిప్యుటేషన్ వెళ్లిన డాక్టర్స్ మళ్ళీ గిద్దలూరులో విధులు నిర్వహించే విధంగా అధికారులు చూడాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు.

## రీసర్వే సభలు రైతు సమస్యలు పరిష్కారానికి వేదిక



నగరం, మేజర్‌న్యూస్: రైతులు తమ భూముల విస్తీర్ణం లో ఎలాంటి తేడాఉన్నా, జాయింట్ ఎల్పీఎం ఖాతాలో వ్యత్యాసమున్నా, మ్యుటేషన్లు తదితర అంశాలపై సమ స్యలున్నా అర్జీల రూపంలో తమ దృష్టికి తీసుకురావాలని రేపల్లె ఆర్‌డీఓ ఎన్. రామలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిధిలోని పెద్దవరం గ్రామ సచివాల యం వద్ద ఏర్పాటు చేసిన రీసర్వే గ్రామ సభలో ఆమె పా ల్గొని మాట్లాడుతూ రైతులు తమ సమస్యలు త్వరిత గతి న పరిష్కారానికి రీసర్వే సభలు ఎంతో ఉపయోగ పడతా యన్నారు. సభలో వచ్చిన అర్జీలను పరి శీలించి తగిన చర్యలు గైకొంటామని, ఈ సభలో 6 అర్జీ లు వచ్చినట్లు రామలక్ష్మి తెలిపారు. మండల తహశీల్దారు జి. నాం చారయ్య, డిప్యూటీ తహ సల్దారు ఎన్. సత్య నారా యణ, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా: గాదె



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలో వైఎస్ ఆర్సిప పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు మాజీ మంత్రి గాద వెంకటరెడ్డి తనయుడు గాదె మధు సూదన్ రెడ్డి. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండ లం పెద్ద గొల్లపాలెంలో రాజకీయ కక్షలతో ఇద్దరు యు వకులని దారుణంగా ఆదివారం రాత్రి ఒంటిగంటకు టి డిపి నాయకులు దాడి క్రమంలో బాపట్ల ఏరియా వైద్య శాల నందు చికిత్స పొందుతున్న నర్రా నాగేంద్ర బాబు, నర్ర సునీల్ ను పరామర్శించిన వైఎస్‌ఆర్సిపి నాయకుడు గాదె మధుసూదన్ రెడ్డి. జిల్లా అధ్యక్షుడు మేరుగు ప్రమా ణ స్వీకారానికి ర్యాలీగా బయలుదేరి మార్గం మధ్యలో వైఎస్‌ఆర్సిపి నాయకుడు నాని తెలుపగా ఏరియా వైద్య శాలకు వచ్చి పరామర్శించి దాడి జరిగిన సంఘటన గురించి తెలుసుకుని వారికి అండగా ఉంటానన్నారు.

## శంకరన్‌కి నివాళులర్పించిన సీపీఐ



బాపట్ల, మేజర్‌న్యూస్: మాజీ కలెక్టర్ ఎస్ ఆర్ శంకరన్ 90వ జయంతి సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న శంకరన్ విగ్రహానికి పూలదండలతో నివాళులర్పించిన సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, బాపట్ల పట్టణ కార్యదర్శి బక్క వెంకట్ రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మేకల బిజిలి బాబు, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ముత్తిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో ఎరిక్సన్ బాబు



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) కుమారుడు, టీడీపీ యువ కార్యకర్త షేక్ ఇమ్రాన్ పుట్టినరోజు వేడుకలో ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఇమ్రాన్ కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శంకరన్ కృషిని స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్ ఆర్ శంకరన్ కృషిని స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయాలని, పేదల కలెక్టర్ గా ఎస్ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలోని ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల కలెక్టర్ శంకరన్ నేటి ఐఏఎస్ అధికారులు అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు.ఎస్ ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్ట్ పిసి సాయిబాబు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె హరగోపాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్ చక్రవర్తి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్ రమేష్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్ సుబ్రమణ్యం, ఎపి హెచ్ ఆర్ డి ఐ మాజీ డైరెక్టర్ జనరల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం మనో బంధు ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మనోబంధు మొబైల్ వాహనాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జెండా ఊపి ప్రారం భిం చారు. నిరాశ్రయులై, నిరాధారణకు గురైన మానసిక దివ్యాం గులను పునరావాస కేంద్రాలకు వివాహనం తరలిస్తుం దన్నారు. రాష్ట్రస్థాయిలో నడిచే మనో బంధు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో వివిధ జిల్లాలలో పునరావాస కేంద్రాలు ఉన్నాయ న్నారు. ఏ ప్రాంతంలోనైనా మానసిక దివ్యాంగులు ఉంటే వారి భవిష్యత్తు కొరకు మంచి వైద్యం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మనో బంధు ఫౌండేషన్ బి రామకృష్ణమ రాజు, సభ్యులు డి ఇమ్మానియేలు, డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి: ఎంఈవో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు 12 అంకెల జీవితకలపు గుర్తింపు వ్యవస్థ అని మండల విద్యాశాఖ అధి కారి ఆర్. శోభా చంద్ తెలిపారు. మండల కేంద్రమైన నిజా ంపట్నం మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎం ఆర్ సి, సిబ్బంది తో మరియు ఏ జీ కె పేట పాఠశాల యందు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శోభ చందు, శేషు గోపాలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభా చంద్ మాట్లాడుతూ విద్యా సంస్థల మధ్య సులభతరమైన బదిలీలను చేయటానికి అపార్ బాగా పనికి వస్తుంది అన్నారు. అపార్ అనేది విద్యార్థి నమోదు హాజరు పురోగతి తదితరాంశాలను ట్రాక్ చేయడనికి ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా బడి బయట పిల్లలను గుర్తించి వాళ్లను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే రెండోవ విద్యాశాఖ అధికారి జి. శేషు గోపాలం మాట్లాడుతూ విద్యాం జలిలో అందరూ పాఠశాల ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్ చేసు కుని సంబంధిత వర్కును పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా వీర గాధ గురించి వివరించారు. అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆర్టిఐ వివరాలను ఆఫీసుకు అందజేయాలి అని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశా ల ప్రధానోపాధ్యాయులు, ఎం ఆర్ సి లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విషపు ఎరతో ఎలుకలు నివారణ



నగరం, మేజర్‌న్యూస్: రైతులంతా సామూహికంగా కలసి ఎలుకలున్న బొరియల వద్ద విషపు ఎరను వేసి నివారిం చు కోవాలని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల వ్యవసాయశాఖ కార్యాల యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపిఇఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అనగా బుధవారం మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక కిలో ఎర తయారీకి 960 గ్రా. నూకలు, 20 గ్రా. నూనె, 2 గ్రా. బ్రోమోడయోలిన్ అవస రమౌతుందని వీటన్నింటిని మిశ్రమంచేసి ఎలుకలున్న బొరి య వద్ద 10 గ్రాముల వంతున పెట్టుకోవాలన్నారు. ఈ మందును ఉచితంగా రైతు సేవా కేంద్రాల వద్ద 96:2:2 నిష్పత్తిలో కలిపి ఇస్తారని, రైతుల పొలాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకులు పర్యటిస్తూ, 10 గ్రాముల వంతున విషపు ఎరను కాగితం చుట్టి బొరియవద్ద పెడతారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసికో వాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపిఇఓలు పాల్గొన్నారు.

# డీఎస్సీలో పోస్టులే లేనప్పుడు టెట్ ఎందుకు?



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కూటమి సర్కారు మెగా డీఎస్సీ పేరుతో ప్రకటించిన 16 వేల పోస్టుల్లో స్పెషల్ టీచర్ పోస్టు ఒక్కటి కూడా లేదని,అలాంటప్పుడు తమకు టెట్ ఎందుకు నిర్వహిస్తున్నారో చెప్పాలని స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థులు పాలకులను డిమాండ్ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన టెట్ కేంద్రంలో పరీక్షలు ముగిసిన అనంతరం బాలాజీ డిజిటల్ జోన్ నల్లపాడు, గుంటురులో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లాఇన్చార్జి,ఏపీ యుఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి శేషు, మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధించేందుకు స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సు చదివిన వారినే ఉపాధ్యాయులుగా నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పోస్ట్ లేనినప్పుడు నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల నిరుద్యోగులు సమయం,ధనంవృధా అయిందన్నారు.కార్యవర్గ సభ్యులు కె నాగబాబు,శిరీష, చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: వేమూరు సీఐ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యార్థులు పోలీసు విధి విధానాలు మరియు చట్టాలపై అవగాహన కలిగి ఉం డాలని వేమూరు సిఐ ఆంజనేయులు తెలియజేశారు. పోలీ సు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు బూతుమల్లిలోని మోడ్రన్ అండ్ రిచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యా ర్థులకు అవగాహన సదస్సు,సమాజంలో ఖాకీ పాత్రపై దృశ్య శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం పోలీసులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. సమాజంలో పోలీసు పాత్ర పై విద్యార్థులు కూడా అవగాహన పెంపొం దించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బూతు మల్లి స్కూల్ కరస్పాండెంట్ పాలపర్తి ఐజాక్, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇనగంటికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ నియోజకవర్గ తెలుగురైతు ఉపాధ్యక్షుడు ఇనగంటి శ్రీనివాసరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, తాతా జయ ప్రకాష్ నారాయణ,మనం విజేత,ముక్క మల సాంబశివరావు, కావూరి శ్రీనివా సరెడ్డి, ఇనగంటి గాంధీ, హనుమాన్ జి,చెన్నుపాటి కిషోర్, రాజేష్ తదితరులు.

## అమరవీరులకు నివాళులు



నగరం, మేజర్‌న్యూస్: అమరవీరుల సం స్మరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగం గా మండల పరిధిలోని పూడివా డలో ఇరువురి అమరుల చిత్రపటానికి పోలీ సులు పూలమాలలతో ఘన నివాళులర్పి ంచారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమరులైన కట్టుపల్లి వెంకటే శ్వర్లు, కాసాని శివాంజనేయులు కుటుం బ సభ్యులను రేపల్లె రూరల్ సిఐ ఆర్. సురేష్‌బాబు, ఎస్ఐ భార్గవ్‌లు పరామర్శి ంచి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహాల మధ్య ఉన్న మద్యం తొలగించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గణపవరం రోడ్డులో గృహాలు ,వ్యాపార సముదాయాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును వేరే చోటుకు తరలిం చాలని గ్రామస్తులు రెవెన్యూ కార్యాల యంలో తహశీల్దార్ సుందరమ్మకు అర్జి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహాలు ,వ్యాపార సము దాయాల మధ్య మద్యం షాపును ఏర్పా టు చేయడం వల్ల విద్యార్థులు ,గృహి ణులు పలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. దైనందిన జీవితంలో మహిళలు తరచుగా వారికి కావలసిన వస్తువుల కోసం బయటకు రావలసి ఉన్నదన్నారు. అటువంటి సమయాలలో వైన్ షాపుల కు వచ్చే మద్యం ప్రియులు ఆ షాపు వద్ద, ఆ చుట్టుపక్కల మద్యం తాగి వా రు చేసే పనుల వల్ల మహిళలు ఇబ్బం దులు పడుతున్నారని మద్యం షాపుల ను ఊరు చివరకు తరలించాలని కోరా మన్నారు. తహశీ ల్దార్ సుందర మ్మ ను వివరణ కోరగా గ్రామస్తులు ఇచ్చి న అర్జిని సంబంధిత యక్సైజ్ అధికారుల కు పంపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో బాను, పృధ్వి, లలి తబాబు, సత్యనారాయణ, రమేష్, రామకృష్ణ, వర లక్ష్మి , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి : డిఎల్‌డిఓ

కనిగిరి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో వ్యాధులు ప్రభల కుండా పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసు కోవాలని కనిగిరి డిఎల్‌డిఓ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధ ర్భంగా మాట్లాడుతూ టైపాయిడ్, మలేరియా వంటి వ్యాధులు రాకుండా దోమల నివారణకు ప్రత్యేక చర్య లు తీసుకోవాలని తెలిపారు. నీటి వనరులు కలుషితం కాకుండా చూసుకోవాలని బావులు, వాటర్ ట్యాంకు లలో క్లోరినేషన్ చేయాలన్నారు. ఫీవర్ సర్వే త్వరితగతిన



పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హనుమంతరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# దొనకొండ పారిశ్రామికాభివృద్ధిపై చర్చలు

**మొదటి పేజీ తరువాయి** తోడ్పాటు అందించి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. దర్శి ప్రాంత ప్రజల చిరకాల వాంఛగా ఉన్న దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ బాబు దొనకొండ పారిశ్రామికవాడ అభివృద్ధికి మాట ఇచ్చామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతాన్ని అధికారు లతో సమీక్షించి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసు లురెడ్డితో పరిశీలించి ఈ ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిం దని తెలియజేశారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం వంటి జిల్లాల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిధులను కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుంది, ఆ ప్రాంతానికి ఆ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, త్వరలో ఇందుకు సంబంధించిన సమావేశాన్ని నిర్వహిద్దామని మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. దీనిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దొనకొండ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి వలసలు నివారించే లక్ష్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా మంత్రి సానుకూలంగా మాట్లాడడం దర్శి ప్రాంత ప్రజల తరపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టాలు ఇచ్చి ఆదుకోండి



మార్టూరు, మేజర్‌న్యూస్: కోలలపూడి 260 సర్వే నెంబర్ నందు పేదలు గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకొంటున్నామని పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సాగు చేసుకొంటున్న రైతులు తాతా వెంకట్రావు, ఏమినిడి వాసు బాబులు తహశీల్దార్ టి.ప్రశాంతికి వినతిపత్రాన్ని ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. గ్రామంలో జరిగిన రీ సర్వేలో తప్పులు ఎక్కువగా ఉన్నాయని, వాటి వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. భూముల కొలతల్లో, విస్తీర్ణంలో, జాయింట్ యల్ప్ లో తేడాలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు తహశీల్దార్ దృష్టికి తెచ్చారు.1బి ఇబ్బందులు వల్ల బ్యాంక్ నందు రుణాలు పొందాలి అంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ కంఠం భూమి ప్రభుత్వ భూమి ఉండటం వల్ల ఇళ్ల స్థలాలు కొనాలి అన్నా,అమ్మాలి అన్నా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ గ్రామసభ ద్వారా రైతులు, గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కారం చేస్తానని తహసీల్దార్ ప్రశాంతి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మి, మండల సర్వేర్ ఏడుకొండలు, వి.ఆర్.ఓ వీరయ్య, గ్రామ సర్వేర్ భాస్కర రెడ్డి, సచివాలయ సిబ్బంది బాల శంకర్, మహిళ పోలీస్ కారుణ్య, వెటర్నరీ అసిస్టెంట్ అశ్వని, గోపి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్

మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో బాలాజీ ఆపార్టమెంట్ రోడ్డు, నాగరాజు పల్లి రోడ్డు, కొనిదన రోడ్డులో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం జరిగింది. దాదాపు 300 గృహాల కలుపుకొని పాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి మాదాల సాంబశివరావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, చెరుకూరి నాగేశ్వర్రావు, బొల్లెపల్లి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వద్దు... స్పీడ్ పెంచండి

**మొదటి పేజీ తరువాయి** అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. పారదర్శకంగా ఇసుక ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజయ స్వామి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖలకు సంబంధించి అమలు జరుగుచున్న కార్యక్రమాల అమలుపై చర్చించడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబల కుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించి భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన పంట వివరాలను క్షేత్ర స్థాయిలో అంచనాలు తయారు చేయడం, రైతాంగానికి అవసరమైన ఎరువులు సలహాలు సూచనలు ఇవ్వడం చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శాతం పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అలాగే ప్రైవేటు బ్లడ్ బ్యాంకు ల నుండి ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన బ్లడ్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. గ్రామాలా అభివృద్దే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల కాలంతో 200 కోట్ల రూపాయలకు పైగా సీసీ రోడ్లు, సైడు కాలువలు, క్యాటిల్ షెడ్స్ తదితర పనులను పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. సభ్యులు కోరిన విధంగా ప్రతి మండలంలో సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతిఒక్కరికీ మెడికల్ సర్టిఫికెట్స్ జారిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామ సభలు నిర్వహించి అర్హత కలిగిన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.








### ఉపాధిలో క్రీడా మైదానాలకు లెవలింగ్ పనులు చేపట్టాలి: ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 2014-19 మద్య కాలంలో ఉపాధి హామీ పథకం కింద చాల వరకు పాఠశాలల్లో క్రీడా మైదానాలకు లేవలింగ్ పనులు అలాగే చెరువుల పూడిక తీత పనులు చేపట్టి ఆ మట్టితో రైతుల పొలాల్లో లేవలింగ్ పనులు చేపట్టడం జరిగిందని, నేడు అదే విధంగా ఉపాధి పథకం కింద పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగంగా ఉంటుందని మంత్రుల దృష్టికి తీసుకు రావడం జరిగింది.



### ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు, సైడు కాల్వల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో వున్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని మంత్రుల దృష్టికి తీసుకు వచ్చారు.

### విలీన పంచాయతీల్లో ఉపాధి పనులు కల్పించాలి: ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ కెనాల్స్‌లో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు నగర పంచాయాతీల్లో విలీనమైన పంచాయతీల్లో ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ వుంది అని, అయితే డ్రైవర్ లేరని డ్రైవర్ నియామకం చేపట్టాలన్నారు.

### పశ్చిమలో భూగర్భ జలమట్టం పెంచాలి: ఎమ్మెల్యే కందుల



మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోయాయని, భూగర్భ జలాల మట్టం పెరిగేలా నీటి సంరక్షణకు పెద్ద ఎత్తున చెక్ డ్యాంల నిర్మాణాలు చేపట్టాలని, చేపట్టిన చెక్ డ్యాంల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బ తిన్న ప్రతి ఏకరాన్ని పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### సకాలంలో రైతులకు ఎరువులను అందించాలి: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు శాసన సభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందిం చేలా వ్యవసాయ శాఖ అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు.

### పంటలకు నష్టపరిహారం అందించాలి: ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దర్శి నియోజకవర్గంలో పంటలు దెబ్బ తిన్నాయని, ఏ ఒక్క రైతు నష్ట పోకుండా నష్టం అంచ నాలను రూపొందించాలని కోరారు. ఇటీవల మరణించిన గుడ్లూరు జడ్పిటిసి సభ్యులు కె.బాపిరెడ్డి మృతి పట్ల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి, డ్వామా, డి.ఆర్.డి.ఏ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖ, గృహ నిర్మాణ, విద్యుత్ శాఖలకు సంబంధించి ప్రకాశం, నెల్లూరు, బాపట్ల జిల్లాలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం
# ఉద్యమం లాగా సాగాలి: ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర భాగు కోసం రాష్ట్ర ప్రజల భవిషత్తు దృష్ట్య ప్రతి ఇంటిలో సభ్యత్వం నమోదు జరగాలని అందుకు పార్టీ బాధ్యులు పాటుపడాలని యర్రగొండపాలెం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. ఎర్రగొండపాలెం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన కార్యాక్రమం జరిగింది.ఈ కార్యాక్రమంలో ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిధిపాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి మొదలయ్యే సభ్యత్వ నమోదు కార్యాక్రమం ఓ ఉధ్యమంలాగా సాగాలని జిల్లాలోనే యర్రగొండపాలెం నియోజకవర్గం మొదటి స్ధానంలో ఉండాలని తెలిపారు.ఈ విడత జరిగే సభ్యత్వం నమోదు మాములుగా సాధారనంగా ఎదో పాలసీ కోసం జరిగేది కాదని , ప్రతిగడపకు ప్రయోజన కరంగా పార్టీ అండదండలు ఉండే విదంగా ఉంటుందని అయన పెర్కొన్నారు.100 రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా ఐదు లక్షలు అదేవిధంగా పదివేల రూపాయలు మట్టి ఖర్చులు కింద అందిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క టీడీపీ కుటుంబ సభ్యులు వినియోగించుకొని ప్రతి ఒక్కరు సభ్యతము పొందాలని ఆయన తెలిపారు.ఈ కార్యాక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనరు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి పుల్లలచెరువు నాయకులు బోగోలు సుబ్బారెడ్డి, బీసీ నాయకులు సత్యానారయణ గౌడ్ , ముత్తులురి మల్లిఖార్జున చారి , కామెపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ పై దృష్టి సారించండి: సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: వయోజనులకు విద్యా బోధనతో అక్షరాస్యత శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వయోజన విద్యపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జేసీ చాంబర్లో జరిగింది. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిద్దాలని ఉల్లాస్ (జీవన పర్యంతరం విద్య అవకాశాలను అందించడం) కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. అక్షరాస్యత లేని మహిళలను గుర్తించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 15,268 మంది నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఆయాలు, వంటవారు, సహాయకులు, నైట్ వాచ్ మెన్లు, అంగన్వాడి సహాయకులలో గుర్తించి విద్యాభ్యాసం చేయాలన్నారు. ఇదే క్రమంలో విద్యావంతులైన వారిని వాలంటీర్ టీచర్లుగా నియమించాలన్నారు. ప్రతి వాలంటీర్ టీచర్ కు పదిమంది అభ్యాసకులను మ్యాపింగ్ చేసి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. వయోజనులకు ప్రతి రోజు సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాభ్యాసం చేయాలన్నారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాలలో విద్యాబాలన జరగాలన్నారు. టీచర్లుగా ఎంపిక చేసిన వాలంటీర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు జరపాలన్నారు. సామాజిక, ఆర్థిక డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. వయోజన విద్య ఉపసంచాలకులు బి జగన్ మోహన్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, డిపిఓ ప్రభాకర్, ఐసిడిఎస్ పిడి ఉమా, డి ఎల్ డి వో సువార్త, పర్యవేక్షకులు కె మనో రంజన్, ఏపిఎం బి. శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం



దర్శి, మేజర్‌న్యూస్: రక్తదానం ప్రాణ దానం తో సమానమని, యువత సేవ కార్యక్రమాలలో ముందుడాలని, అన్ని దానాలు కన్నా రక్తదానం గొప్పదని దర్శి డి.ఎస్.పి లక్ష్మి నారాయణ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమాన్ని దర్శి డివిజన్ పోలీసులు మంగళవారం నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దర్శి సబ్ సబ్-డివిజన్ పరిధిలో పోలీసులు దర్శి లోని పి.జి.ఎన్ కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి 169 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్, బిస్కెట్లను అందజే శారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందు కు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు, ప్రజలను జిల్లా అధికారులు అభినందించి, సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, దర్శి సర్కిల్ సర్కిల్ సీఐ రామారావు, ఎస్సైలు మురళి, నాగరాజు, మల్లికార్జున, బ్రహ్మనాయుడు, వేమన, శివ, శివ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్ ప్రారంభోత్సవంలో
# సంయుక్త కలెక్టర్ జన్మదిన వేడుకలు





బాపట్ల, మేజర్‌న్యూస్: రైతు ఉత్పత్తులు నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ రైతు బజార్లను ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బజార్ ను జిల్లా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ కలిసి రిబ్బన్ కత్తిరించి మంగళవారం ప్రారంభించారు. రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. రైతులు పండించుకున్న పంటలు నేరుగా రైతు బజార్లకు తెచ్చుకుని విక్రయించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులను ప్రజలు ఆదరించాలని కోరారు.రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతు బజార్లను ప్రభు త్వం ఏర్పాటు చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. రైతుల సంక్షేమం కోరుతూ ఇలాంటి చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు అందించడానికి ఇదొక చక్కని మార్గమన్నారు. గత కొంతకాలంగా మూతపడిన రైతు బజార్లను ప్రభుత్వం పునఃప్రారంభస్తుందని చెప్పారు. రైతు బజార్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించా మన్నారు. రహదారిపై ఆక్రమణలు, ఆటంకాలు తొలగించామన్నారు. ప్రజలు సహకరించాలని, రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డి డి జాన్సీరాణి, మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ బాబు, ఆ శాఖ డీఈఇ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘు నాథ రెడ్డి, రైతు బజార్ పర్యవేక్షణ అధికారి జి. ఫణింద్ర, శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుట్టినరోజు కావడంతో శాసనసభ్యులు నరేంద్ర వర్మ అప్పటికప్పుడే కేక్ తెప్పించి రైతు బజార్ ప్రారంభం అనంతరం పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కేక్ కట్ చేయగా ఎమ్మెల్యే ఆయనకు తినిపించారు.

# కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి




మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఎన్జీవో డివిజన్ కార్యదర్శి బి.శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ కార్మికుల ఉపాధి ఊడగొట్టే చర్యలు మానుకోవాలని తొలగించిన కార్మికులను వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆప్కాస్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఏకపక్షంగా కార్మికులను తొలగించడం అన్యాయమని అన్నారు. 25 సంవత్సరాలుగా మార్కాపురం మున్సిపాలి టీలో ప్రజల కోసం అతి తక్కువ వేతనాలతో తమ ప్రా ణాలను సైతం లెక్కచేయకుండా కరోనాలో ప్రజలను ఇళ్లలో ఉంచి వారికి కావలసిన సేవలన్నీ చేయడం జరిగిందని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిల్లా ఓ.వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వం అని చెప్పి అధికారంలో వచ్చిన వెంటనే కార్మికులను నిర్ధాక్షణంగా ఉన్న ఉపాధిని తొలగించడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పీజే రాష్ట్ర నాయకులు రజాక్, మాల మహానాడు నాయ కుడు నూతలపాటి దేవరాజ్ కెవిపి నాయకులు రాజు మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు రాంబా బు నాయకులు, పట్టణ పౌర సంఘాల సమైక్య నాయకులు డి.సోమయ్య, ఏఐటిసి నాయకులు ఖాసిం వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులు జెవిబి నాయకులు వై.రవికుమార్, శీను, కనకయ్య సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి అరవిందను కలిసిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గంగిరెడ్డి అరవిందను తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మంగళవారం పంచాయతీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మేజర్ పంచాయతీని మోడల్ పంచాయితీగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలని సూచించారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడు సుమల్లి ప్రభాకర్ చౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి సయ్య ద్ అమీర్ బాబు, టిడిపి మండల సీనియర్ నాయకులు పువ్వాడి రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడి కేసును చేదించిన అద్దంకి సీఐ మల్లికార్జునరావు, ఎస్సై రఫీను అభినందించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: సంచలనం కలిగించిన భారీ దారి దోపిడి కేసును చేదించిన బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు. ముద్దాయిల వివరాలు, కేసు వివరాలు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు పత్రికా సమావేశంలో ఎస్పి తుషార్ డూడి, అడిషనల్ ఎస్పీ విట్టలేశ్వరరావు వివరించి అద్దంకి రూరల్ సీఐ డీ. మల్లికార్జునరావు, మెదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, జె.పంగులూరు ఎస్సై వై సురేష్ ను అభినందించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ధనికొండ వెంకన్న స్వామి (31) బీసీ కాలనీ కాటూరి పంచాయతీ ఉయ్యూరు మండలం కృష్ణా జిల్లా. వృత్తిరీత్యా లారీ డ్రైవర్ గతంలో విజయవాడ వెంకటరమణ ట్రావెల్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నప్పుడు చెన్నై వెళ్లే లారీల్లో డ్రైవింగ్ కి వెళ్లే సమయంలో గుంటూరు, చిలకలూరిపేట, వలపర్ల ప్రాంతాలలో బంగారు వ్యాపారస్తుల చెన్నైలో బంగారం కొనడానికి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వెళ్లడాన్ని గమనించాడు. తల్లి అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతు ఎన్నాళ్ళని ఈ కష్టాలు ఒక్కసారి దారి దోపిడీ చేస్తే కష్టాలు తీరిపోతాయి అన్న ఆలోచనతో స్నేహితులైన పగడాల మహేష్, టెంట్ కార్తీక్, పూరేటి శివ శ్రీనివాసరావు కలిసి నేరం చేయు విధానాన్ని చర్చిం చుకుని శుక్రవారం రాత్రి అమలు చేశారు. గుంటూరు పట్టణానికి చెందిన బంగారం వ్యాపారి తల్లం స్వరూప్ కుమార్ యధావిధిగా కొనుగోలుకు చెన్నై వెళ్ళు క్రమంలో (ఏపీ 39 డబ్ల్యు 1049) మినీ లారీను మాట్లా డుకునే వెళుతుండగా ముద్దాయిలు విజయవాడ ట్రావె ల్స్ నందు షిఫ్ట్ డిజైర్ కార్ ఏపీ 16 టిఎస్ 6845 బాడు గకు తీసుకొని లారీ ను వెంబడించి అర్ధరాత్రి ఒంటిగం టకు మేదరమెట్ల ఎన్హెచ్ 16 కురిసపాడు ఫ్లైఓవర్ దగ్గర లో కారును లారీకి అడ్డంగా పెట్టి టార్చ్ లైట్ తో రోడ్డు పక్కకు ఆపించి బాధితులని బెదిరించి కొట్టి కారులో ఎక్కించుకొని అతని వద్ద ఉన్న సంచిలో 39 లక్షల 50 వేల డబ్బులను మొబైల్ ను దొంగలించి కొంత దూరం వెళ్లినాక బాధితున్ని రోడ్డుపై వదిలి ఎవరితో అన్న చెప్పితే చంపుతామని బెదిరించి వెళ్లిపోయారు. బాధితుడు మెదరమెట్ల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వివరాలు తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మేదరమెట్ల ఎస్సై షేక్ మొహమ్మద్ రఫీ సిబ్బందితో కలిసి నేషనల్ హైవే 16 మేదరమెట్ల వై జం క్షన్ వద్ద పట్టుకొని కారును 39 లక్షల డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కేసు వివ రాలు వెల్లడించిన అనంతరం అద్దంకి రూరల్ సీఐ టీ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్సై షేక్ మొహ మ్మద్ రఫీ, కొరిసపాడు ఎస్ఐ వై సురేష్, జె పంగులూరు ఎస్సై బి వినోద్ బాబు, మేదరమెట్ల ఎస్ఐ షేక్ మొహమ్మద్, కేసు చేదనలో పాల్గొన్నారు.

# 25 నుండి '21వ అఖిల భారత పశుగణన' సర్వే



## పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెల 25వ తేదీన నుంచి వచ్చే యేడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు '21వ అఖిల భారత పశుగణన' సర్వే చేపట్టబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టరును మంగళవారం కలెక్టరేట్లో జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీరాణి సమక్షంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన సమగ్ర గణాంకాలు ఉంటే వాటికి సంబంధించిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా రూపొందించగలుతుందని చెప్పారు. ఈ దృష్ట్యా ప్రతి ఇంటికీ సిబ్బంది వెళ్లి పశువులకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని, ప్రజలందరూ వారికి సహకరించాలని కలెక్టర్ సూచించారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం




గిద్దలూరు మేజర్‌న్యూస్: జాతీయ అధ్యక్షులు జె పి నడ్డ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ బీజేపీ ఆఫీస్ నందు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని పట్టణ ఆఫీస్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగియనందున బీజేపీ నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించి నాయకులు అందరూ తప్పకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేసి జిల్లా లో గిద్దలూరు అసెంబ్లీ అత్యధిక సభ్యత్వాలు నమోదుకు పనిచేయాలని కోరడం జరిగింది. ప్రతి బీజేపీ నాయకుడు జాతీయ పార్టీ నిర్దేశించిన ప్రకారం క్రియాశీలక సభ్యత్వం పొందడానికి 50 సభ్యత్వాలు చేయాలని ఆ విధంగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,యువ నాయకులు కె కృష్ణ,అసెంబ్లీ ఏస్‌సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్, రమణ, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్య నాయకులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవంబర్ - 26వ, తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు టీడీపీ శ్రేణులకు సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని, నూతన సభ్యత్వ విధానంలో రూ. 100 లు చెల్లించి, సభ్యత్వం చేసుకున్న వారికి ప్రమాద భీమా రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.10వేలు భీమా వర్తిస్తుందన్నారు. నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలకు, అభిమానులకు, సానుభూతి పరులకు పార్టీ సభత్వ నమోదుపై అవగాహన కల్పించి గతంలో జరిగిన నమోదు కంటే అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేయించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, మరియు ముఖ్య నాయకులు పాల్గొ న్నారు.

# అక్రమ కనెక్షన్లపై విద్యుత్ అధికారుల తనిఖీలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ కనెక్షన్ల ద్వారా విద్యుత్ వినియోగిస్తున్న వారిపై మార్కాపురం ఈఈ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డిపి డిఈఈ శ్రీనివాసరావు బృందాల పర్యవేక్షణలో ఆ శాఖ అధికారులు సోమవారం అకస్మిక దాడులు చేశారు. ఈ సందర్భంగా అక్రమ కనెక్షన్ల ఏర్పాటు చేసుకుని విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై 44 కేసులు నమోదు చేశారు. 67,850 రూపాయల అపరాధ రుసుం విధించారు.

ఈ దాడులలో గిద్దలూరు డీఈఈ శేషగిరిరావు, కంభం డీఈఈ శ్రీనివాసరెడ్డి, మార్కాపురం డీఈఈ సియానాయక్, ఏఈఈలు, లైన్ ఇన్స్పెక్టర్‌లు, లైన్ మెన్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి వర్షానికి లీక్ అవుతుంది. రోగులు ఇబ్బంది పడుతున్నారు. నాణ్యత లోపంతో గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు. కాంట్రాకర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి. అదే కాంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మతులు చేపట్టాలి, కలెక్టర్ కుడా ఆసుపత్రిని విజిట్ చేశారు. ఎటువంటి మార్పు లేదు, గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్సుకి కొత్తగా డ్రైవర్ కేటాయించాలి, ఇక కొద్ది ప్రస్తుత అంబులెన్సు డ్రైవర్ రెండు నెలలో రిటర్డ్ అవుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లెడ్ కొరత ఉంది. అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో బ్లెడ్ నిల్వలు పెంచాలి. మరో మత్తు డాక్టర్‌ని గిద్దలూరు ఆసుపత్రికి కేటాయించాలి. ఆసుపత్రిలో డాక్టర్స్ కొరత ఉందన్నారు. డిప్యుటేషన్ వెళ్లిన డాక్టర్స్ మళ్ళీ గిద్దలూరు విధులు నిర్వహించే విధంగా అధికారులు చూడాలన్నారు.



# శివాలయ మాజీ చైర్మన్ కుమారుడు వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి శివాలయం మాజీ చైర్మన్, వైసిపి నాయకులు కంకణాల రమేష్ కుమారుడు అనిరుద్ వివాహ రిసెప్షన్ వేడుకకి సోమవారం రాత్రి మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులురెడ్డి మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ హాజరయ్యారు. పొదిలి వాసవి కన్యకా పరమేశ్వరి సదన్‌లో ఈ విందు కార్యక్రమం నిర్వహించారు. వధూవరులు అనిరుద్, కామాక్షి ప్రియాంక లను ఆశీర్వదించారు. వీరితో పాటుగా పొదిలి మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, మాజీ ఎంపీపీ రామనారాయణరెడ్డి, వైసిపి నాయకులు కెవి రమణరెడ్డి,గొల మారి చెన్నారెడ్డి, బజాజ్ రమణారెడ్డి,యక్కలి శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ మీరావలి, ఆర్యవైశ్య నాయకులు కెవి సుబ్బారావు (ఎం ఆర్ కె), పలు గ్రామాల వైసిపి నాయకులు, డీలర్లు పాల్గొన్నారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు.

# టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల సమీపంలోని టోల్ ప్లాజా వద్ద మంగళవారం సింగ రాయకొండ సిఐ హాజరత్తయ్య ఆధ్వర్యంలో టంగుటూరి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు పోలీసులు పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహ నాలు నడుపుతున్న వారికి హెల్మెట్, లైసెన్స్,రాష్ డ్రైవింగ్‌తోపాటు వాహనం ఆర్సీ లేని 20మంది వాహనదారులకు రూ.15,300లు జరిమానా విధిం చారు. ఈ సందర్భంగా సిఐ హజరతయ్య మాట్లాడుతూ మైనర్లు వాహ నాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహం

## కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి జాతీయస్థాయి ప్రతిభ పోటీ పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్లలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని డిసెంబరు 6 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్లు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. మంళవారం ఒంగోలు శ్రీచైతన్య కళాశాల ఆవరణలో పోటీ పరీక్షకు సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ 100 కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు వివరించారు. అదేవిధంగా కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయములో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిధ్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి సొంత పరిజ్ఞానంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన చిన తరహా ఉపగ్రహం (కేఎల్ శాటిలైట్) గత సెప్టెంబరు మాసము 27వ తేదీన భూమి నుండి సుమారు 35 కి.మీ ఎత్తు వరకు



వాతావరణంలో వస్తున్న మార్పులను పర్యవేక్షిస్తూ పరిశోధన చేయటానికి కేఎల్ శాటిలైట్ ఉపగ్రహాన్ని ఆకాశంలోనికి పంపించి విద్యార్థులు విజయం సాధించినారని అడ్మిషన్ విభాగం డైరెక్టరు డాక్టర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి జోనల్ హెడ్ బి. శివరామకృష్ణ చైతన్య, కళాశాల డీన్ రామకృష్ణ ప్రిన్సిపల్స్ వెంకయ్య, రామాంజనేయులు, శ్రీధర్, రామిరెడ్డి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి ప్రకాశం , నెల్లూరు జిల్లా మేనేజరు రాంబాబు, ఆంజనేయ వరప్రసాదరావు, ఆర్ శేఖర్ బాబు, కళ్యాణ్, ఏ. మస్తాన్ వలి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యా టక శైవక్షేత్రమైన భైరవకోనలో సోమవారం సాయంత్రం ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, బెల్లంకొండ విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ మద్దులశ్రీని వాసులు, పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీనగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం అర్చకులు ప్రొఫెసర్ మూర్తి, శ్రీనివాసులు, తదితరులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజాకార్యక్రమంలో ఉపకులపతి డి.వి.ఆర్. మూర్తి ,మద్దుల శ్రీనివాసులు, ఎస్‌వి జెసి డైరెక్టర్ కృష్ణంరాజు, సిబ్బంది, పలువురు భక్తులు, పర్యాటకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన నిమ్మగడ్డ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెంలో గల ప్రముఖ గ్రంథాల యం సారస్వత నికేతనంను మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం నందు గల వివిధ పుస్తకాలను వివిధ, పత్రికలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ గ్రంథాలయం నందు వదిలి వెళ్లిన వారి చేతి కర్రను స్పృశించి ఎంతో సంతోషము చెందారు. లైబ్రరీలో పుస్తకాల భద్రత గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి సుంకర ప్రసాదు, సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, రామ సుబ్బారావు, నున్నా శివప్రసాద రావు, కాకరపర్తి చంద్రమోహన్, రావి మస్తాన్ రెడ్డి, రామకృష్ణ, మురళీ కృష్ణ, నాసిక వీరభద్రయ్య, కర్ణ శ్రీనివాసరావు, పోతురాజు, ఉమారెడ్డి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే విద్యార్థులకు ఉజ్జ్వల భవిష్యత్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్నతనం నుండి కష్టపడి చదివితే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటున్నదని ఎంఇఓ ప్రసాదరావు అన్నారు. జిల్లా వ్యాప్తంగా కెజిబివి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మార్కాపురం రాంభూపాలరెడ్డి తనతండ్రి పేరుమీద జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక కస్తూర్బాగాంధి విద్యాలయంలో గత మార్చినెల పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచి మొదటి రెండవ ర్యాంకులలో రాణించిన విద్యార్థినులకు జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ మధ్యలో చదువు మానుకోకుండా చేయూతనివ్వాలని లక్ష్యంగా విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న విశ్రాంత ఉపాధ్యా యుడు రాంభూపాలరెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థినులకు జ్ఞాపికలు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు యం.రాంభూపాల్ రెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రోడ్లన్నీ అద్వానం.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం త్రిపురాం తకం, పుల్లల చెరువు,పెద్దారవీడు, దోర్నాల మండలాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి15కోట్ల తో నిధులు మంజూరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వారితో పాటు కూటమి మంత్రులు ఎమ్మెల్యేలు పల్లె పండుగ అనే పేరుతో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎరీక్షన్ బాబు భూమి పూజ చేసి ప్రారంభించాడు.గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేశారు అభివృద్ధి లేక ఎక్కడ వేసినగొంగళి అక్కడనే అన్నట్లు ఉన్నాయి గ్రామాలు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 120 రోజులలో చంద్రబాబు నాయుడు చొరవతో నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేయబోతున్నారు.

**నియోజకవర్గ రోడ్లు వేయడమే తన లక్ష్యం.:** యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్య మని స్థానిక ఇంచార్జీ ఎరీక్షన్ బాబు ఎన్నికల ముందునుంచే తాను చెప్పుకుంటూ వస్తున్నారు. ఆదిశా గానే అడుగులు వేస్తున్నారు. యర్ర గొండపాలెం నుంచి త్రిపురాంతకం అలాగే యర్రగొ ండపాలెం నుంచి పుల్లలచెరువు వెల్లె ప్రధాన రహదారులు గత ప్రభుత్వంలో డబుల్ రోడ్లు వేస్తామని ప్రజలను నమ్మపలికి ప్రజలని మోసంచేసి ఐదు సంవత్స రాలు మంత్రిగా అధికారం ఉండి కాలంగడిపి రోడ్లను అద్వా నా స్థితికి తీసుకువచ్చారు.నూతన రోడ్లు కూటమి ప్రభు త్వంలో ఎరీక్షన్ బాబు వేయిస్తారని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# ఎల్ఐసి కార్పొరేషన్ పట్ల ఏజెంట్ల ఆందోళన, నిరసన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఎల్ఐసి కార్పొరేషన్ అవలంబిస్తున్న తీరుపై మార్కాపురం ఎల్ఐసి ఏజెంట్లు మంగళవారం ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు లియా ఫి . ఏజెంట్లు అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూఆల్ ఇండియా డి ఆర్ పి మరియు డివిజనల్ కమిటీ నిర్ణయం మేరకు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎల్ఐసి కార్పొరేషన్ అక్టోబర్ 1వ తేదీ నుండి ఏజెంట్లు కమిషన్ను తగ్గించడానికి నిరసిస్తూ క్లబ్ బ్యాక్ కమిషన్ ని విరమించుకోవాలని వారు కోరారు. పాలసీదారులపై జీఎస్టీ ని ఎత్తివేయాలని, పాలసీదారులకు బోనస్ను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల వారికి అనుకూలంగా ఉండే విధంగా కనీస బీమా మొత్తాన్ని లక్ష రూపాయల పాలసీ ఉంచాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎంసిహెచ్ అల్లూరయ్య మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి ఐదు గం టల వరకు నిరవధిక ఆందోళన కార్యక్రమం నిర్వహించుటకు నిర్ణయించడమైనదని అని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో, లీ యాపి గౌరవ అధ్యక్షులు కేబీవీఎస్ సుబ్ర హ్మణ్యం, ఇమాం సాహెబ్, ఆంజనేయులు, కొండ తిరుపతిరెడ్డి, కెవి సుబ్బా రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం శంకరయ్య, డి గోవిందరెడ్డి, జె వెంకటేశ్వర్లు, ఆర్ తిరుపతయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# దాత సహకారంతో నిరుపేద వృద్ధురాలికి పట్ట బహుకరణ



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామంలో నివసిస్తున్నటువంటి జమ్మలమూడి బాలనాగమ్మ అనే వృద్ధురాలికి కంటి చూపు మందగించి ఏ పని చేసుకోలేక ఎటువంటి జీవనాధారం లేక వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తాను నివసిస్తున్నటువంటి గృహం గులకరాళ్ళతో మట్టితో నిర్మితమై కర్రలతో ఏర్పరిచిన రేకుల షెడ్డు గత కొన్ని రోజులుగా వర్షాల కారణంగా తడిసిపోయి పడుకోవడానికి కూడావీలు లేకుండా రంధ్రాలు ఏర్పడి వర్షం నీరు కారుతుండడంతో చేసేది ఏమీ లేక సహాయం చేయమని కోరగా వెంటనే స్పందించి దాత ఎల్లంపల్లి సుబ్బారావు జై కిసాన్ న్యూస్ రిపోర్టర్ గారి ఆర్థిక సహకారంతో బాలనాగమ్మ గృహానికి దగ్గరుండి పట్ట వేయించి వసతి కల్పించినందుకు బాలనాగమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. ఇటువంటి నిరుపేద పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందచేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమంలో ఎల్లంపల్లి సుబ్బారావు మరియు హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు 82 మంది హాజరు 34 మంది ఉద్యోగాలకు ఎంపిక




మార్కాపురం, మేజర్‌న్యూస్. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్, ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యములో, జాబ్ మేళాలో ఇన్నోవా సోర్స్ ఎస్బిఐ కార్డ్స్, నవభారత్ ఫర్టిలైజర్స్, కళ్యం టెక్స్టైల్స్ కంపెనీలు పాల్గొనాయి , ఎస్ ఎస్ సి, ఇం టర్, ఐటిఐ ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, ఏదైనా డిగ్రీ అర్హత కలి గిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు వారికి ఇంటర్వ్యూ లు ఎన్ ఎ సి శిక్షణ కేంద్రం, మార్కాపురం నందు మంగళవారం మినీ జాబ్ మేళాను నిర్వించడం జరిగింది.ఈ మినీ జాబ్ మేళా కు 82 మందిహాజరు కాగా అందులో 22 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని మరియు 12 మంది రెండవ రౌండ్ ఎం పిక అయ్యారు, ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్య ర్థులకు 12,500/- నుండి 20,000/- వరకు వేతనం అం దించడం జరుగుతుందని పనితీరు ఆధారంగా ఆకర్షణీ యమైన ప్రోత్సాహకం ఇవ్వటం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ పక్రాశం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ మార్కాపురం ఇంచార్జి ఫిరోజ్ గాంధీ తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుండి యంగ్ ప్రొఫెష నల్ డి.రమేష్ బాబు మరియు జూనియర్ అసిస్టెంట్ వినోద్ పాల్గొన్నారు.

## శంకరన్‌కు నివాళి




బాపట్ల, మేజర్‌న్యూస్: ఐఏఎస్ గాంధీగా పేరుగాంచిన ఎస్ ఆర్ శంకరన్ 90వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టరేట్ వద్ద శంకరన్ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్తిబాబు, ఆర్డీవో గ్లోరియా ఇతర విశ్రాంత ఐఏఎస్ ఏ పి హెచ్ ఆర్ డి ఐ దిట్టకవి చక్రపాణి, హ్యూమన్ రైట్స్ యాక్టివేషన్ ప్రొఫెసర హరగోపాల్, మానం అప్పారావు, జీవి, డాక్టర్ పి పి సాయిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మనోబంధు వారు మానసిక దివ్యాంగులకు ఏర్పాటుచేసిన అంబులెన్స్ ను జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మనోబంధు మేనేజింగ్ ట్రస్ట్ బి. రామకృష్ణ రాజు, ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు రోటరీ క్లబ్ చేయూత



చీరాల, మేజర్‌న్యూస్: సామజిక సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ అన్నివేళలో ముందుంటుందని రోటరీ క్లబ్ అధ్యక్షులు అన్నారు. ఇటీవల నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సౌత్ జోన్ జాతీయ స్థాయి క్రీడలలో చీరాల ప్రాంతానికి చెందిన యశ్వంత్ రాజు, మహాలక్ష్మిలు ఇద్దరు విద్యార్థులు పాల్గొని బ్రాంజ్ మెడల్స్ సాధించటం జరిగింది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో 39వ జాతీయ స్థాయి జూనియర్ అదల్టిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల 25 నుండి 29 వరకు ఒడిస్సా రాష్టంలోని భువనేశ్వర్‌లో జరుగునున్న పోటీలకు ఎంపిక కావటంతో వారిని ప్రోత్సహిస్తూ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా వారికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందచేశారు. విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీస్తూ పథకాలు సాధించేలా శిక్షణ ఇస్తున్న కోచ్ పులుగు ధనుంజయశ్రీనివాసరెడ్డి వారు అభినందించారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ ఇస్టర్ల బాబూరావు, బి.హేమంత్ కుమార్, దోగుపర్తి వెంకట సురేష్, మామిడాల శ్రీనివాస రావు, చీరాల కృష్ణమూర్తి, జివై .ప్రసాద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తి దారులకు రుణాలు మంజూరు చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: చేతివృత్తిదారులకు కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేసి చేతివృత్తుల ప్రొత్సహించాలని చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతివృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి రామలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాలతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి నాలుగు నెలలు గడిచినప్పటికి చేతివృత్తులను ప్రోత్సహించేందుకు సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపట్టక పోవడం బాధాకరమని బాలాజీ అన్నారు. పాలకప్రభుత్వాల చేయూత లేక పోవడంతో వృత్తి దారులు తమ వృత్తులను కొనసాగించలేక పోతున్నారని దీంతో ఆయా వృత్తి దారులు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు నిండిన చేతివృత్తి దారులకు తక్షణమే పింఛన్ మంజూరు చేయాలని, బి.సి, ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా 50 శాతం సబ్సిడీతో రూ. 5 లక్షలు రుణాలను సొంత పూచికతుతో మంజూరు చేయాలని రాష్ట్ర జనాభాలో 30 శాతంగా ఉన్న చేతివృత్తి దారులకు 25 శాతం నిధులు కేటాయించి ఉప ప్రణాళిక ద్వారా నిధులు ఖర్చు చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు, రమేష్, చేనేత వర్గాల సమాఖ్య నాయకులు ఆర్. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు: తహసిల్దార్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: భూ సమస్యలతో పాటు, రీసర్వే సమస్యలతో పాటు రెవిన్యూ పరమైన ఎలాంటి సమస్యలున్నా గ్రామసభ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలం లోని మంచిక లపాడు గ్రామంలో గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ భూమి సర్వే సమయం విస్తీర్ణంలో వచ్చిన తేడా గురించి జాయింట్ ఎల్ పి ఎం లలో ఉన్న రైతులను విడగొట్టి సబ్ డివిజన్ చేయించి, సపరేట్ ఎల్ పి ఎం నో ఇచ్చుట, ఇంకను ఏమైనా తప్పులు ఉంటే సరి చేయుటకు అవకాశం కల్పించబడునని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు.



**నేడు బండ్లమూడిలో గ్రామసభ....**

23వ తేదీ బండ్లమూడిలో గ్రామసభ, 24వ తేదీ ఎర్రగుడిపాడు లో గ్రామసభ, 24వతేదీ తొర్రగుడిపాడులో గ్రామసభ, 25వ తేదీ పి నాయుడుపాలెంలో గ్రామసభ, 26వ తేదీ రంగసాయిపురంలో గ్రామసభ, 26వ తేదీ నేకునం బాదు లో గ్రామసభ, 29వ తేదీ గుండు వారి లక్ష్మీపురం లో గ్రామసభ, 30వ తేదీ పులికొండలో గ్రామసభ, నవంబర్ 1న మైలవరం లో గ్రామసభ, 2వ తేదీ భూసరపల్లి గ్రామంలో గ్రామసభ, 5వ తేదీ ఆర్ ఎల్ పురం గ్రామంలో గ్రామ సభలు జరుగుతాయని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. గ్రామసభలో సర్వేయర్, ఆర్ ఐ, విఆర్ రైతులు పాల్గొన్నారు.

## గ్రానైట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి: సిపిఎం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి కేంద్రంగా అక్రమ మైనింగ్ చేస్తున్న గ్రానైట్ మాఫియాపై కఠినచర్యలు తీసుకోవాలని, చిన్న పరిశ్రమలను ఆదుకోవాలని, కార్మికుల ఉపాధిని నిలబెట్టాలని సీపీఎం చీమకుర్తి మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు డిమాండ్ చేశారు. కొంతమంది ప్రజాప్రతినిధులు,అక్రమ వ్యాపారులు, మైనింగ్ అధికారులు కలిసి మాఫియాగా ఏర్పడి ఈ దందాను సాగిస్తూ ప్రభుత్వానికి రావాల్సిన కోట్ల ఆదాయానికి గండి కొడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదంటే ఏమనుకోవాలని సీపీఎం ప్రశ్నిస్తున్నది. ప్రభుత్వానికి న్యాయబద్ధంగా కట్టాల్సిన సీనరేజి, సెస్సు కట్టించుకుని గ్రానైట్‌స్లాబుల వాహనాలు పంపాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేలాది మందికి ఉపాధినిస్తున్న గ్రానైట్ పరిశ్రమని కాపాడాలని కోరారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య పరచండి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సచివాలయం, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల ఉద్యోగులు ప్రజలను అన్ని విధాల ఆరోగ్య సంరక్షణకు మరింతగా చైతన్య పరచాలని సంతనూత లపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు వెల్లడించారు. సంతనూతల పాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పలుశాఖల ఉద్యోగులతో జరిగిన సీజనల్ వ్యాధుల నిర్మూలన, తగు జాగ్రత్తలపై ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయ పరిధిలో వాటర్ ట్యాంకులను మరింతగా శుభ్రపరచాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. ప్రతిరోజు డైలీ ప్రణాళికను చేపట్టాలన్నారు. వ్యాధుల నిర్మూలనకు ప్రజలను అన్ని విధాల చైతన్య పరచాలని ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ డి. వెంకా రెడ్డి, ఈ ఓ ఆర్ డి. ఎమ్.రమణమ్మ, వేములపాడు మెడికల్ ఆఫీసర్ సుమన్‌కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. శాంతిప్రియ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, నాగలక్ష్మి, గ్రామ సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు భద్రతపై అవగాహన

పొదిలి, మేజర్‌న్యూస్: గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు భద్రతపై పొదిలి కరుణ ఇండెన్‌గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వివేకానంద కళాశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందరూ ఇ కేవైసీని అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం గురించి, బేసిక్ సేఫ్టీ చెక్ అప్ చేయించుకోవాల్సిన విధానం గురించి, గ్యాస్ వాడకం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన, వివిద సూ చనలను ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండెన్ గ్యాస్ విజయవాడ డివిజన్ సేల్స్ హెడ్ తుతిక భాస్కరరావు, ప్రకాశం జిల్లా సేల్స్ మేనేజర్ దుగ్గినేని భాస్కరరావులు వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో పొదిలి కరుణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మరియు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.



## రీసర్వేలో తప్పులు ఉన్నట్టయితే సరి చేసుకోవచ్చు: తహసిల్దార్




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: భూరీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూముల కొలతలు, విస్తీర్ణ నమోదాల్లో తప్పులు ఉన్నట్లయితే సరి చేసుకునే వీలుందని తహసిల్దార్ కే సురేష్ అన్నారు. మంగళవారం వింజవుర్తిపాడు, నాగంపల్లి గ్రామాలలో రీసర్వే పూర్తి పై గ్రామ సభలు నిర్వహించారు. రైతులు వెబ్లాన్ వన్ లో ఉన్న భూమికి వెబ్ ల్యాండ్,2 లో ఉన్న భూమికి వ్యత్యాసం ఉన్న ఎడల తగిన ఆధారాలతో గ్రామ సభలో అర్జీలు ఇవ్వవచ్చు అన్నారు. అంతేకాక రీసర్వే లో జాయింట్ ఎల్ పి ఎం లుగా ఉన్న భూములను సబ్ డివిజన్ చేయుటకు రైతులు దరఖాస్తు ఇచ్చుకోవచ్చునని,దారి సమస్యలుగానీ,ఎటువంటి భూ సమస్యలు ఉన్నప్పటికీ సదరు గ్రామానికి సంబంధించి రెవెన్యూ సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తయిన వింజవర్తిపాడు, నాగంపల్లె గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహదేవ రెడ్డి, వీఆర్వో వివి సుబ్బయ్య, జానయ్య, మండల డిప్యూటీ సర్వేయర్ రాజశేఖర్, సర్వేయర్ శివశంకర్ రెడ్డి సర్పంచి కీసరి వెంకటనారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కొండ్రు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు కొక్కర వెంకటేశ్వర్లు, ఆకుల వీరాంజనేయులు కేసరి వెలుగొండయ్య. కీసరి వెంకటస్వామి, పొదిలి. రామాంజనేయులు, టిడిపి మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25 శాతం రాయితీపై శనగ విత్తనాలు




అద్దంకి మేజర్ న్యూస్: రాయితీ పై శనగ విత్తనాలు పంపిణీ చేసేందుకు సిద్ధం గా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మణికేశ్వరం మరియు కొంగపాడు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ లో సాగు చేయు శనగ విత్తనాలపై ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. జె.జీ.-11 రకం ఎర్ర శనగలు కేజీ 94 రూపాయలు కాగా 23.50 రూపాయలు రాయితీ పోగా 70.50 రూపాయలు చెల్లించాలని , కాక్ -2 రకం తెల్ల శనగలు కేజీ 121 రూపాయలు కాగా రాయితీ 30.25 రూపాయలు పోను 90.75 రూపాయలు చెల్లించాలని తెలిపారు. విత్తనాలు కావలసిన వారు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. డి.ఎ.పీ., యూరియా, కాంప్లెక్స్ ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.మినుము లో వర్షాలకు ఇనుప ధాతు లోపం గుర్తించినట్లు తెలిపారు.దీని నివారణ కొరకు ఫెర్రస్ సల్ఫేట్ ఎకరాకు 250 గ్రా పిచికారీ చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు కు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కూరగాయలు సాగు చేసిన రైతులకు ఎకరాకు 8 వేలు రూపాయలు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు రాణి, కరిముల్లా, గుడుపూడి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డియంగా భాద్యతలు చేపట్టిన మహమ్మద్ సయనా బేగం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసిడిపో మేనేజర్‌గా మహ్మద్ నయనాబేగం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సంస్థలో తిరుగుతున్న బస్సుసర్వీస్‌ల గురించి అలాగే ప్రయాణికులకు అందించే సౌకర్యాల గురించి వివరించారు. ప్రయాణికులకు కనిగిరి నుండి ఒంగోలు కు అదనపు సర్వీస్‌లు తిప్పాలని, మంచినీటి సౌకర్యం,మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని విలేఖర్లు ఆమె దృష్టికి తీసుకెళ్లగా ఉన్నత అధికారులకు విషయాలు తెలియపరచి డిపో అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.ప్రమాదాల నివారణకు, ప్రయాణికులకు ఉద్యోగుల భద్రతకు సంస్థ చేపట్టిన చర్యలు గురించి ఆమె వివరించారు.అలాగే స్పెషల్ హైయర్ సర్వీసుల గురించి వివరిస్తూ కార్తీక మాసంలో భక్తుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి పంచారామాలు అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోటకు సర్వీస్‌లు కల్పించామని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ నెలలో ప్రతి ఆది వారం పంచారామాలకు,అరుణాచలంకు కనిగిరి నుండి ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు.అలాగే శుభకార్యాలకు పెళ్లిళ్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో బస్సులు అద్దె ప్రాతిపదిక పై ఇవ్వబడునని తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌టిసిఆఫీస్ సూపర్డెంట్ రాణి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందు వల్ల వాతావరణ మార్పులతో సేజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఇందిరా కాలనీలో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించి వ్యాధుల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్ర పరిచి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టా లని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఇందిరా కాలనీలోని లోతట్టు నివాసాల్లో వర్షపు నీరు చెరుతూ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోఅరుణోదర్, డాక్టర్ నాయబ్ రసూల్, సానిటరీ కార్యదర్శి రహంతుల్లా, మేస్త్రి సుధాకర్, మోడీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారులు బి.శామ్యూల్ జాన్ ఎంజే ఇందిరాప్రసాద్ మంగళవారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మానేపల్లి ,ఇసుక త్రిపురవరం, ఎయిడెడ్ మానేపల్లి, ఎండ్రపల్లి పాఠశాలలను ఆకస్మికతనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా పాఠశాలల్లోని జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పాఠశాల రికార్డుల ను పరిశీలించి అలాగే విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని నాణ్యమైన విద్యను అందించాలని తెలియజేశారు. ఉపాధ్యాయు లందరు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఫేషియల్ అటెండెన్స్ వేయాలని సెలవు పెట్టి ఉంటే సెలవు నమోదు చేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల పాఠాలను ప్రణాళిక, విద్యార్థుల వర్క్‌బుక్స్ తనిఖీ చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ




వెలిగండ్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని పరిసర ప్రాంతాల్లో అనుమానితుల ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్థానిక ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు ప్రజలు ఇతర ఊర్లకు వెళ్ళినప్పుడు పోలీస్‌స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లాలో చెడ్డి గ్యాంగ్ కదిలెకలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కనుక మండలంలో అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త వ్యక్తులు వచ్చిన తమకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.




# సూర్యావతి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బొద్దులూరివారిపాలెం గ్రామంలో నూతనంగా నెలకొల్పిన సూర్యావతి ఫంక్షన్‌హాల్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామ చర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు దామ చర్లకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ నాయకులు, నిర్వాహకులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి

## ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలి

## జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణకు వాటి నిర్మాణాలలో ప్రమాణాలు పాటించడంతో పాటు వాహనదారులకు అవగాహన కల్పించడంపై మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం ఆమె అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్స్, రహదారుల ఆక్రమణ తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. శింగరాయకొండ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం నిర్మించిన స్ట్రెచ్లో అధికంగా ప్రమాదాలు జరుగుతుం డడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ శాశ్వత ప్రాతిపదికన లైటింగ్, ఇతర ఏర్పాట్లు చేయడానికి విమానయానశాఖ నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉందని అధికారులు చెప్పగా, ప్రమాదాల నివారణకు ఆ స్ట్రెచ్లో ప్రత్యామ్నాయంగా వాటర్ బ్యారికేడ్స్, రేడియం స్టిక్కర్లు, ఇల్యుమినేషన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఇతర రహదారులలోనూ డివైడర్లను సక్రమంగా ఏర్పాటుచేయాలని, వీధి వ్యాపారులు రహదారులను ఆక్రమించ కుండా చూడాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. మద్దిచెట్లపాలెం నుంచి చీమకుర్తి వరకు దెబ్బతిన్న రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టడానికి క్వారీల యజమానుల సహాయం తీసుకోవాలని ఆర్.అండ్.బి, గనుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, డి.టి.సి. ఆర్.సుశీల, జి.జి.హెచ్. సూపరింటెండెంట్ దుర్గాదేవి, ఆర్.అండ్.బి ఎస్.ఈ దేవానందం, డి.ఎం.హెచ్.ఓ సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీరాణి, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఒంగోలు డిపో మేనేజర్ శ్రీనివాసరావు, రవాణా శాఖ సి.ఐలు, మున్సిపల్ అధికారులు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ పేరుతో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేషనల్, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యొక్క అసోసియేషన్, అనుబంధ సంస్థల అధికారుల మని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఉండొచ్చని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా పలు విషయాలు సూచించారు. కొందరు కేటుగాళ్లు హ్యూమన్ రైట్స్ పేరుతో ఫేక్ వెబ్‌సైట్లు, ఫేక్ ఐడి కార్డ్లు, సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి ఇక్కడ మన పర్సనల్ ఇన్ఫర్మేషన్, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి, ఆ సంస్థల అధికారులమని ఫోన్ చేసి ఏదైనా సేవల కోసం లేదా కేసును పరిష్కరించడా నికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయటం లేదా మీరు ఫలానా తప్పు చేశారని బెదిరించడం, మీ మీద కేసు నమోదు అయిందని వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెడతారని, ఈ కేసు నుండి బయటపడాలంటే కొంత అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలని మీకు ఆర్థిక నష్టాన్ని కల్గిస్తారని తెలిపారు. హ్యూమన్ రైట్స్ సంభందించి అసోసియేషన్ కానీ, అనుబంధ సంస్థలు కానీ ఉండవని, కావున ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు, అది నిజమేనా కాదా నిర్ధారించు కోవాలని, అధికారిక వెబ్‌సైట్లు, విశ్వస నీయ మీడియాను మాత్రమే రిఫరెన్స్ చేయాలని, తెలియని వ్యక్తులకు, వెబ్‌సైట్లకు మీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ ఇవ్వరాదని, మీ అన్ని అకౌంట్లకు విభిన్నమైన, స్ట్రాంగ్ పాస్‌వర్డ్ ఉపయోగించాలని, అనుమానితమైన ఏదైనా విషయం గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. హ్యూమన్ రైట్స్ అనే పవిత్రమైన పదాన్ని దుర్వినియోగం చేసే మోసపూరితమైన వ్యక్తులను గుర్తించి, వారి మోసాలు, కుట్రలను అడ్డుకోవడం మనందరి బాధ్యత. అవగాహన, అప్రమత్తతతో ఉండడం ద్వారా మనం సైబర్ నేరాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కార్తీకమాసంలో నారాయణస్వామి దర్శించండి

## సిఐ, ఎస్ఐలకు నారాయణస్వామి చిత్రపటాలను అందజేసిన మాధవ ప్రసాద్




పాముూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం అయినా నారాయణస్వామిని కార్తీకమసంలో దర్శించుకోని స్వామి వారి తీర్థ పసాదాలను స్వీకరించాలని నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ సీఐ ఎం. బీమా నాయక్, ఎస్ఐ టి. కిషోర్ ను కోరారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నారాయణస్వామి చిత్రపటంతో పాటు స్వామివారి తీర్థప్రసాదాలను పాములపాటి మాధవ ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి, ఎస్.కృష్ణమోహన్, షేక్.మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# మంత్రి స్వామిని కలిసిన జీజీహెచ్ సూపరిండెంట్ దుర్గాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిజిహెచ్‌లో రోగులు వారి సహాయకుల కోసం వెయిటింగ్ డార్మెటరీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జీజీహెచ్ అధికారులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డిబివి స్వామి ఆదేశించారు. ఇటీవల మంత్రి జిజిహెచ్‌కు పరిశీలనకు వచ్చిన అనంతరం తీసుకున్న చర్యలపై వివరించేదుకు జి హెచ్ సూపరెండెంట్ డా దుర్గ దేవి మంత్రిని క్యాంపు కార్యాలయం నాయుడుపాలెంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి జిజిహెచ్ పారిశుద్యం, సౌకర్యాల కల్పనపై తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం ఎన్టీఆర్ వైద్య సేవ నిధులను 4లక్షలు కలెక్టర్ విడుదల చెయ్యడం జరిగింది అని, వాటిని సకాలంలో పూర్తి చెయ్యాలని అయన సూచించారు. ఆసుపత్రిలో రోగులు తో పాటు వారి వెంట వచ్చే సహాయకులకు సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఉందని వారికి టాయిలెట్స్ తో పాటు, డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌తో, తో కలిగిన డార్మిటరీ అవసరం ఉందని ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని అయన అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపితే నిధుల విధుల చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# మనస్సున్న మంత్రి గొట్టిపాటి

- త్రోవగుంట రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి వైద్య సహాయం
- క్యాన్వాయ్‌ను ఆపి అంబులెన్స్‌కి ఫోన్ చేసి హాస్పిటల్‌కు తరలింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం అధికారిక కార్యక్రమం నిమిత్తం క్యాంపు కార్యాలయం నుంచి ఒంగోలు కు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో త్రోవగుంట వంతెనపై గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న ఓ వ్యక్తిని చూసిన మంత్రి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపారు. హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి బల్లికురవ మండలం, అంబడిపూడి గ్రామానికి చెందిన కొప్పూరి కోటేశ్వరరావుగా గుర్తించారు. వెంటనే అంబులెన్స్ పిలిపించి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కిమ్స్ డాక్టర్లకు ఫోన్ చేసి, యాక్సిడెంట్ వివరాలు తెలిపి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

# రౌడీ షీటర్లకు ఎస్ఐ అజయ్ బాబు కౌన్సిలింగ్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం సాయంత్రం సబ్ ఇన్స్పెక్టర్ వేజండ్ల. అజయ్ బాబు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్ ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, అసాంఘిక కార్యక్రమాల్లో కొనసాగితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్టు ఎస్సై అజయ్ బాబు రౌడీషీటర్ని హెచ్చరించారు. మంచి ప్రవర్తనతో ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని నేర కార్యక్రమాల్లో పాలు పంచుకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అజయ్ బాబు హెచ్చరించారు.

## చిన్న దోర్నాల, జమ్మిదోర్నాలలో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ముందుగా గ్రామంలో సాగు చేసిన కంది, పొగాకు, ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటలపైన అహన కల్పించారు. రబి కాలంలో అరుతడి పంటలైన మినుము, శనగ, జొన్న, రాగులు పంటలు సాగు చేయాలనీ చెప్పడము జరిగింది. అలాగే ప్రస్తుతం కంది పంటలో ఆకు గూడు పురుగు నివారణకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఐ.ఏ.ఓ వెంకటేశ్వర్లు, వివిఏ రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మిరప పంట పొలాలను పరిశీలన



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని వెస్ట్ నాయుడు పాలేం, ఆవులమంద గ్రామాలలో మిరప పొలాలను మంగళవారం ఉద్యాన శాఖ అధికారినీ డి.ప్రత్యూష పరిశీలించారు. మిరప పంట వేసిన పొలాల రైతులు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్య లు గురించి వివరించడం జరిగింది. రైతన్న పొలాలని విరివరిగా కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించి మిరప పంటకు ఆశించిన తెగ్నుళ్ల గురించి నివారణ చర్యలు గురించి వివరించారు. వర్షాల వలన 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతుల జాబితా తయారు చేసి ఈ నెల 28వ తేదీ నుంచి నవంబర్ 2వ తేది వరకు సామాజిక తనికి కొరకు రైతు సేవ కేంద్రాలలో జాబితా ప్రచురించబడినన్నారు. కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి ధనలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయ కులు, రైతులు పాల్గొన్నారు.

## ఆవులమందలో 'పొలం పిలుస్తుంది'



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆవులమంద గ్రామ రైతు సేవా కేంద్రం పరిధిలోని ఆవులమంద గ్రామం పడమర నాయుడుపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మధు బాబు అధ్యక్షతన మంగళ వారం నిర్వహించడం జరిగింది. అనంతరం ఉద్యానశాఖ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ మిరప పంటలో ప్రస్తుతం చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి హెచ్ఇఓ, మల్లికార్జున నాయక్ (విఎఎ, ఆవులమంద), కమల (యంపిఇఓ, పడమర నాయుడుపాలెం), ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## దేశాయిపేట-3లో 'పొలం పిలుస్తుంది'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వేటాపాలెం-3 దేశాయిపేట-3 రైతు సేవా కేంద్రాల పరిధిలో జరిగినది. పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రతి మంగళవారం, బుధవారం జరుగుతుంది. మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాధికారైన ఐ.కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం దోహదం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ మనీషా, శివ నాగ బాబు, దేశాయిపేట రైతులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువల నిర్మాణానికి పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం గ్రామపంచాయతీలోని సందుగడ్డ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలు నిర్మించడానికి మంగళవారం పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, పట్టణ నాయకులు పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ కాలువలు లేక స్థానిక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటీవల ప్రజాప్రతినిధుల అధికారుల దృష్టికి స్థానిక నాయకులు తీసుకురావడంతో సందుగడ్డ ప్రాంతాన్ని కార్యదర్శి నాయకులు పరిశీలించి త్వరలో డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సిఎస్ పురం పంచాయతీ అభివృద్ధి పనులకు శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతతో 3కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పట్టణంలో సిమెంట్ రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని అదేవిధంగా రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి అధిక నిధులు మంజూరుచేసి ప్రజలకు అవసరమైన అన్నివసతులు కల్పించడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి,మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు, వార్డుమెంబర్ ఇండ్లవెంకటసత్యం, నాయకులు బొబ్బూరి రమేష్, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), సంగిశెట్టి శ్రీనివాసులు, యం.నరసింహులు, మన్నేపల్లిరాయుడు, కె.చినతిరుమలయ్య, స్థానికులు ఉన్నారు.

## కారుమానుపల్లిలో గ్రామసభ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమనుపల్లి గ్రామంలో మండల తహసిల్దార్ యు.విజయభాస్కర్ ఆధ్వర్యంలో రీ సర్వేలపై మార్పుల చేర్పులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో 857 ఎకరాల విస్తీర్ణంలో రిసర్వే నిర్వహించగా 58 మంది రైతుల పొలాలను గతంలో సర్వే చేశారు. కానీ చేసిన ప్రతి పొలానికి సర్వే నెంబర్లు తప్పిదాలు, విస్తీర్ణంలో కొలతలలో హెచ్చు తగ్గులతో, ఒక రైతు పేరుమీదఉన్న పొలాన్ని మరొక రైతు పేరు మీదకు మార్చి రైతులకు వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పెను భారంగా మారింది. గతంలో ఎంతో అట్టహాసంగా మండలంలోనే కారుమనుపల్లె గ్రామాన్ని రీ సర్వే చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించినప్పటికీ అప్పటి రెవెన్యూ అధికారులు వైసీపీ నాయకుల ఆదేశాలకే తలోగ్గి సరైన విధంగా రి సర్వే నిర్వహించలేదని పలువురు రైతులు గ్రామసభలో ఆవేదన వ్యక్తం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జాయింట్ ఎల్పీఎం సమస్యలకు సంబంధించి 19 అర్జీలు, విస్తీర్ణ తేడాలకు సంబంధించి 34 అర్జీలు,ముటేషన్కు సంబంధించి రెండు అర్జీలు, ఫోటో కరప్షన్ కు సంబంధించి ఒక అర్జీ, పేరు తప్పిదాలకు సంబంధించి ఒక అర్జీ వచ్చిందని, విస్తీర్ణం తేడా విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకంలో గల విస్తీర్ణం భూమి మీద గల విస్తీర్ణంలు తేడాలు ఉన్నట్లయితే ఇరువురికి నోటీసులు జారీ చేసి రికార్డులు పరిశీలించి ఎవరు భూమి వారికి ఆన్లైన్లో ఎక్కించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీవాణి, విలేజ్ సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో నాగరాజ కుమారి, సర్వేయర్లు మస్తాన్, రవళి, రవీంద్ర, నాగేశ్వరావు, విష్ణు, వీఆర్ఏ రఫీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల కొరకు రూపొందించిన జీవోలను అమలు చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన చేనేత కార్మికులను తక్షణం ఆదుకోవాలని,వారికి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి రూ.5వేలు ఆర్థిక సాయం తో పాటు నిత్యవసర వస్తువులు అందించాలని మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,చేనేత నాయకులు తిరువీధుల వెంకటేశ్వర్లు(యూత్)డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో చేనేత కార్మికులు వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.అప్పటి వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు చేనేత కార్మికుల కోసం విశేష కృషి జరిపి చేనేత కార్మికుల కుటుంబాలకు అకాల వర్షాల వలన ఇబ్బంది పడిన సమయంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించే విధంగా జీవోను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయినప్పటికీ నేడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా చేనేత కార్మికు లకు మాజీ మంత్రి, వేమూరు శాసనస భ్యులు ఆనందబాబు అమల్లోకి తెచ్చి న జీవో అమలు జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. దానివలన నియోజ కవర్గ పరిధిలోని చేనేత కుటుంబాలు సరైన జీవనోపాధి లేక ఇబ్బందులపాలై అప్పుల్లో కూరుకు పోతున్నారన్నారు .చేనేత కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీని గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు నేటి వరకు గత ప్రభుత్వం అమలు చేసిన నేతన్న నేస్తం విషయంలో కానీ, చేనేత కార్మికుల పిల్లల విద్యా విషయాలలో గాని ఎటువంటి స్పష్టతను ఇంత వరకు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చేనేత కార్మికుల విషయంలో జాగరూకత వహించి చేనేత కార్మికులకు తద్వారా వారి కుటుంబాలకు తగు న్యాయం చేయాలని తిరువీధుల కోరారు.

# నేడు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు. రేపల్లె రూరల్ మండల. గంగడి పాలెం, రాజుకాల్వ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా 23న ఎలుకల సామూహిక నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని దీనిపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి పంట పొలాలను వ్యవసాయ అధికారి పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్పంచులు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గ్రామసభలు

కొండేపి, మేజర్‌న్యూస్: రీ సర్వే పూర్తయిన గ్రామాలలో గ్రామసభల ద్వారా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మండల తాసిల్దార్ తెలియజేశారు. అందులో భాగంగా మంగళవారం నాడు మండలంలోని జీడి కండ్రిక గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు ఈ గ్రామ సభకు గ్రామంలోని రైతులు హాజరై రీసర్వేకి సంబంధించిన పలు సమస్యలను అర్జీ రూపంలో తాసిల్దార్ కి అందించడం జరిగిందన్నారు ప్రధానంగా విస్తీర్ణంలో తేడాలు జాయింట్ పట్టాలు తదితర అంశాలపై ఎక్కువ అర్జీలు రావడం జరిగి ంది అన్నారు. ఈ సమస్యలన్నిటిని త్వరలో పరిష్కరించటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ ఫయాజ్ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కాశయ్య మండల ఆర్ ఐ శ్రీనివాసులు వీఆర్వోలు మాధవి రామాంజనేయులు గ్రామ సర్వేయర్ గాలయ్య గ్రామ నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు

## ఉచిత వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సమితి ప్రాంగణంలో ఒంగోలు కిమ్స్ హాస్పెటల్ వైద్యులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు రామాంజనేయులు పాల్గొని 260 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగ నిర్ధారణ జరిగిన వారిలో 70 మందికి ఒంగోలు కిమ్స్ హాస్పెటల్ లో ఆరోగ్యశ్రీ,ఈఎస్ఐ,ఈ హెచ్ ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ రాణి ,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రఫీ ,సత్యసాయి సమితి కన్వీనర్ ఎస్.బ్రహ్మకిషోర్, జిల్లా సేవాదళ్ కో ఆర్డినేటర్ గోవర్ధన్ ,గ్రామ సేవల జిల్లా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు ,సత్యనారాయణ, మోహిద్దీన్ బేగ్ ,సోమరౌతు శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరెడ్డి, శివలీల తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మీ జెండా మహోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఎం విరాజుపాలెంలో గ్యార్మీ జెండా మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల పొడుపు చూసిన అనంతరం 11 రోజులకు జెండా మహోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా కర్లపాలెం మండలం ఎం వి రాజుపాలెం ముస్లింల ఆధ్వర్యంలో బుధవారం జెండా పండుగ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్లపాలెం ఎస్సై రవీంద్ర జెండా మహో త్సవ వేడుకల్లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముస్లింలకు స్వీటును తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలు ఎస్సై రవీంద్రను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ జిల్లా మైనారిటీ నాయకులు సయ్యద్ రఫీ పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోండి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: భూ రిసర్వే పై రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రామసభలో మా దృష్టికి తీసుకురావాలి అని మండల తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ బుధవారం మండలంలోని పొన్నపల్లి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహిస్తున్నాం అని ఆమె తెలిపారు. భూ రీ సర్వే పూర్తయిన గ్రామాలలో సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభలో మా దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

## విద్యార్థులు పోలీస్ అమరవీరుల గురించి తెలుసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న పోలీసుల అమరవీరుల గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పట్టణ సీఐ ఏ మల్లికార్జునరావు అన్నారు మంగళవారం స్థానిక మౌంట్ పోర్ట్ పాఠశాల యందు పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసులు సమాజాన్ని కాపాడటానికి తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి అహర్నిశలు శ్రమిస్తున్నారని అలాంటి వారిని సమాజంలో ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి సమాజం పట్ల అవగాహన కలిగి మంచి చెడులను గుర్తించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చే విధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సిఐ కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి బొండాల వర్తకులు పారిశుద్ధ్య మెరుగుకు సహకరించాలి




రేపల్లే మేజర్‌న్యూస్: పట్నంలోని కొబ్బరి బోండాల వర్తకులు వాడిన కొబ్బరి బొండాలను గోతాల్లో ఉంచుకొని పట్నంలో శానిటేషన్ మెరుగుపరచడానికి తోడ్పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ తెలియజేసినారు మంగళవారం పట్నంలో ఉన్న కొబ్బరి బోండాల వర్తకలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతాలైన పెనుమూడి రోడ్డు పేటేరు రోడ్ ఆరవపల్లి రోడ్ నిజాంపట్నం రోడ్ లో సదరు వాడిన కొబ్బరి బొండాలను పడవేయడం వలన రేపల్లె పట్టణంలోనికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగటమే కాక పట్టణ ముఖద్వారాలు కొబ్బరి బోండాలతో దర్శనమిస్తున్నాయని అందువలన వర్తకులు పట్టణం పరిశుభ్రతకు సహరించాలని కోరారు మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు సదరు బోండాలను వారికి అందిస్తే దోమలు నిల్వ ఉండే అవకాశము లేకుండా ఉంటుంది అని వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆర్థిక సాయం



చీరాల (కారంచేడు), మేజర్‌న్యూస్: కారంచేడు మంగళవారం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు అద్యక్షతన బాపట్ల జిల్లా ఇడుపులపాడు గ్రామ వాసి ఇంజినీరింగ్ ఫస్ట్ ఇయర్ చదువుచున్న పేద ప్రతిభ కలిగిన విద్యార్థి పీ.అజయ్‌నకు ఇడుపులపాడుగ్రామ విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు మిత్రుడు సూది సుబ్బారావు, మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఛైర్మన్ రమేష్, డైరక్టలు శివాజీ, యు.సాంబశివరావు, ధనుంజ య రెడ్డి, ఎన్ సాంబశివరావు శ్రీనివాసరెడ్డి, మిత్ర గుర వారెడ్డి, వర్రె సుబ్రమణ్యం, సాయిరాంల సౌజన్యంతో ల్యాప్ టాప్‌ను అందించటం జరిగినది. ప్రెసిడెంట్ కొమ్మాలపాటి మాట్లాడుతూ విద్యని అభ్యసించే టప్పుడు ముందు వినాలి బుక్ చూడాలి చదవాలి అప్పు డే ప్రతి విద్యార్థి జ్ఞానంతో మెరుగైన ఉన్నతమైన విద్యను అభ్యసించగలరన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యా పకు లు సురేష్, బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, అప్రమత్తతతో వ్యాధులను తరిమికొట్టండి



కొమరోలు, మేజర్‌న్యూస్: పరిశుభ్రత, అప్రమత్తతతో వ్యాధులను రాకుండా తరిమికొట్టగలమని ఎంపీడీవో మస్తాన్వలి మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, అవగాహన సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధులు రాకముందే ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవచ్చు తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించినట్లయితే సీజనల్ వ్యాధులను తరిమికొట్టగలిగే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. స్థానిక డాక్టర్లు చైతన్య దీపక్, రజిత భానులు మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవడం, దోమ లార్వా తయారు కాకుండా చూసుకోవడం, ఒకవేళ వర్షాల కారణంగా వాతావరణం కారణంగా ఎటువంటి జ్వరాలు ప్రబలినా వెంటనే స్థానిక వైద్య సిబ్బంది సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లయితే సరైన చర్యలు తీసుకోవడం, సరైన సలహాలు ఇవ్వడం, సరైన ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని, అలాకాకుండా ప్రైవేట్ వైద్యులను సంప్రదించినట్లయితే వ్యాధులు ప్రబలే దానికి, అలాగే ఇతర దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉంటుందని దీనిని గమనించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను సిబ్బంది అంతా గమనించి ప్రధానంగా గ్రామాలలో ప్రధాన కూడళ్ల వద్ద, దేవాలయాలు, పాఠశాలలు, హాస్టల్లు, కార్యాలయాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం, వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తత విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మలేరియా అధికారి రంగనాయకులు, హెచ్ఈఓ ఆవులయ్య, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, వైద్య సిబ్బంది, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు తక్కువ ఉన్నారని పాఠశాలలను మూసివేయవద్దు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నదని కారణంగా పాఠశాలలను మూసివేయవద్దని తక్షణ మే ఆలోచనను విరమించుకోవాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సి.ఎస్.పురం మెయిన్ పాఠ శాల నందు ఎపిటిఎఫ్ మండల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్నదని కారణంగా మండలంలోని బోయమడు గుల పాఠశాలను మూసివేయాలనే ఆలోచన విరమించు కోవాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఉద్యోగులకు రావలసిన డీఏ బకాయిలు చెల్లించాలని జీతాలు సకాలంలో వచ్చేవిధం గా బిల్లులు చూడాలని అన్నారు. అంతేకాకుండా 12వ పి ఆర్ సి ప్రక్రియ వేగవంతం చేయాలని పీఎఫ్ ఇతర బిల్లులు చెల్లిం చాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఎపిటిఎఫ్ నాయకులు తోటశ్రీనివాసులు, జె.యస్.ఆనం దబా బు,షేక్ నాయబ్ రసూల్, కె.చెన్నయ్య, జి.రామకృష్ణ, డి. సుబ్బారాయుడు, అహ్మద్, బి.చినవారాయణ, శ్రీనివాసు లు, రవీంద్ర, చంద్రశేఖర్, అరుణ, స్రవంతి, గాంధీ, మధు బాబు, హేమంత్, బడేబి, జి.రవీంద్ర, ఎలికా శ్రీను, శ్రీహరి, పెంచల నరసయ్య, చాంద్‌బాషా, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య ఆశ్రమం భవన నిర్మాణానికి రూ.10వేలు విరాళం

మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్లలోని గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన రోడ్డులోని వెంకయ్య ఆశ్రమం నూతన భవన నిర్మాణానికి బండారు వెంకటేశ్వర్లు (ప్రొప్రైటర్ శ్రీ వెంకటేశ్వర బోర్ వెల్స్ అండ్ ఎంటర్ప్రైజెస్,మార్టూరు), శివకుమారి దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశ్రమానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# వరి పైరు పై ఆకుముడుత తెగుళ్లను నివారించుకోవాలి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మాగాణి భూముల్లో సాగుచేసిన వరి పైరుపై ఆకుముడత,కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసు కోవాలని బాపట్ల డిఆర్సి ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలియజేశారు.మంగళవారం మండలంలోని వేమూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు అందజే శారు.వరిలో ఆకుముడుత,కాండం తొలుసు పురుగు ఉన్న ట్లు తెలుసుకోవడం జరిగిందన్నారు.రైతులు వీటి నివారణకు వేప గింజల కషాయం పిచికారి చేసుకోవాలన్నారు.పురుగు ఉధృ తిని బట్టి ఎరువులు వాడుకోవాలని సూచించారు. అదేవి ధంగా సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా బ్రోమోడైల్ పంపిణీ చేయడం జరుగు తుందని తెలియజేశారు.బుధవారం రైతులు ఆయా గ్రామా ల్లోని రైతులు నూకలు,నూనె తెచ్చుకున్నట్లయితే, వ్యవసా య సహాయకులు ఎలుకల ముందు కలిపి అందించడం జరుగుతుందన్నారు.రైతులు ఒకేరోజు సామూహి కంగా ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎలుకలను నివారించుకోవ చ్చునని తెలియజేశారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ సునీత,ఏఈవోలు,రైతులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీవో మస్తాన్ వలి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 22 నుంచి మండలంలో ఆయా కేంద్రాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించి ఆధార్ కార్డులో తప్పులు సరిదిద్దడం, అప్డేషన్, మొబైల్ అనుసంధానం చేయడం వీటన్నిటి పైన ఆయా సచివాలయాల పరిధిలో అవసరమైన వారికి సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చినందున అందులో భాగంగా కొమరోలు ఆధార్ కేంద్రంలో నిర్వహిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కొత్తగా ఎన్రోల్ చేసుకున్న వారికి ఆధార్ రసీదును అందజేయడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటి, రెండు, మూడు సచివాలయాల సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజిస్టర్లు పరిశీలించి, సిబ్బంది అందరూ కూడా సమయాన్ని సక్రమంగా పాటించి, బాధ్యతగా వ్యవహరించి విధులు నిర్వహించాలని, శాఖల వారీగా సిబ్బందికి సూచనలు ఇస్తూ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఈఓఆర్‌డి బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసాద్ మృతికి పలువురు నివాళి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నక్క బొ క్కలపాడు గ్రామానికి చెందిన హనుమాన్ సాయి ధ్యాన మందిరం ధర్మకర్త దాసరి ప్రసాద్ మృతి పై పలువురు నివాళులర్పించారు. గత 17 సంవత్సరాల నుండి సాయి ధ్యాన ధర్మకర్తగా ఉంటూ ప్రతి గురువారం దాతల విరాళాలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుడి వార్షికోత్సవం, గురుపౌ ర్ణమికి ప్రత్యేక కార్యక్రమంలు నిర్వహి స్తూ భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో చుట్టుపక్కల 10 గ్రామాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. మంగళవారం ఉదయం గుండెపోటుతో ప్రసాదు మృతి చెందడం తో చుట్టుపక్కల గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించి ప్రసాద్‌కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## కరేడులో 'పొలం పిలుస్తుంది'



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిణి బి.తిరుమల జ్యోతి ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల కు వరి నారుమడి యాజమాన్యం గురిం చి అవగాహన కల్పించారు. విత్తనాలు, విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.

## పద్మాపురం, చోడవరంలో 'పొలం పిలుస్తుంది'



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పద్మాపురం, చోడవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రంగ కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాల వల్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కంది సజ్జ పంటల్లో వర్షపునీరు నిల్వ ఉండడంతో ఆ నీరును తొలగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పశువైద్యాధికారి హనుమాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై రెవెన్యూ సభలను వినియోగించుకోవాలి



బల్లికురవ, మేజర్‌న్యూస్: రైతులు తమ భూ సమస్యలపై గ్రామ రెవెన్యూ సభలను తప్పక వినియోగించుకోవాలని తహసిల్దార్ రవిబాబు అన్నారు. మండ లంలోని కూకట్లపల్లి పంచాయతీ వద్ద సర్పంచ్, తహసిల్దార్ ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ రెవెన్యూ సభ మంగళవారం నిర్వహించారు. ఇందులో సుమారు 36 మంది రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులు దరఖాస్తుల రూపంలో అందజేశారు.

## దేగరమూడి, రాజుపాలెంలో 'పొలం పిలుస్తుంది'



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే దేగరమూడి, రాజుపాలెం గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ నేతృత్వంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సహాయవ్యవసాయ సంచాలకులు కేవి.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు రబి సెనగ పైరు రాజుపాలెం, దేగరమూడి గ్రామాలలో ఎక్కువుగా సాగుచేస్తారనీ అన్నారు. రైతులు తమ ఆధార్, పొలం పాస్ పుస్తకం తీసుకొని తమ గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల్ వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, ఏఈఓ రాధాకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పలుకూరు, మహాదేవపురం గ్రామాలలో 'పోలం పిలుస్తోంది'



కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలుకూరు, మహాదేవపురం గ్రామాలలో పోలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులకు కావాలసిన శనగ విత్తనాలను రాయితీతో పంపణీతో చేస్తారన్నారు. రైతులు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ విత్తన శుద్ధి చేసుకోవాలని తగు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ ఉద్యాన సహాయకురాలు ఐ.బ్రహ్మణి, మహాదేవపురం గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ నశీర్ బాషా, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముప్పవరం, చోడవరం గ్రామాలలో 'పోలం పిలుస్తోంది'

కొండేపి మేజర్ న్యూస్ మండలంలోని ముప్పవరం చోడవరం గ్రామాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో 2024-25 పంట కాలమునకు సంబంధించి 25%సబ్సిడి తో శనగ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు శనగ పంట నందు వేరుకుళ్ళు ఎండు తెగులు ఆశించకుండా విత్తనాలు విత్తే ముందుగా శిలీంధ్రానాశిని ముందు అవినటేబ్యూకొనజల్ (రెగ్జిల్) 1.5 గ్రాములు ఒక కేజీ విత్తనాలకు కలిపి పోలంలో విత్తుకోవాలి న్నారు ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రామాలు కార్బండిజం ఒక్క గ్రాము ఒక్క లీటరు నీటిలో కలిపి మొక్క మొదిట్లో పోయడం వలన ఎండు తెగులు సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఆదినారాయణ శ్రీకాంత్ బత్తుల నారాయణ స్వామి పశుసంవర్ధకశాఖ సహాయకులు రెండు గ్రాముల రైతులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లుకు మంగళవారం ఎస్ఐ శ్రీకాంత్ కౌన్సెలింగ్ ఇచ్చారు. అందరు సత్ప్రవర్తన కలిగి ఉండా లని, రౌడీ షీట్ ఉన్న వారిపై నిఘా ఉంటుందనీ, ఎవరై నా చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకు ంటామన్నారు.

# గుండె పోటుతో వాలిబాల్ మాజీ క్రీడాకారుడు మృతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన వాలీబాల్ మాజీ క్రీడాకారుడు గుంతోటి ఏలీష గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు ఏలీష హైస్కూల్ స్థాయినుండి మంచి వాలీబాల్ క్రీడాకారుడుగా మంచి గుర్తింపు పొందాడు. తోటి క్రీడాకారులతో సమన్వయంతో మెలిగి తన జూనియర్స్‌కు మంచి శిక్షణ ఇచ్చేవాడు. తన ఇద్దరు పిల్లలను చదువుతో పాటు క్రీడల పట్ల శిక్షణ ఇస్తూ తన పెద్దకుమారుడు సిటజన్ వెయిట్ లిఫ్టింగ్‌లో జాతీయస్థాయికి ఎంపిక అయ్యేవిదంగా తీర్చిదిద్దాడు. ఇంటర్ ఉప్పుగుండూరు జూనియర్ కళాశాలలో చదివించి కాలేజి ప్రథమస్థానంలో వచ్చేవిదంగా తీర్చిద్దాడు. తన రెండవ కుమారుడు రాంకీ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కళాశాల ప్రథమ స్థానంలో నిలచారు. ఇంతటి క్రీడాకారుడుగా కుమా రులను ఉన్నతంగా తీర్చిదిద్ది అకాల మరణం చెందడం ఆ కుటుంబాన్ని దుఃఖ సాగరంలో ముంచింది. మృతి వార్త తెలుసుకున్న వాలీబాల్ మాజీ క్రీడాకారులు, స్నేహితులు, బంధువులు అభిమానులు బుధవారం ఏలీష మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళలర్పించి ఆయన కుటుంబసభ్యులకు తమ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ వాలీబాల్ క్రీడాకారులు పాలపర్తి యానాది, బాలిశెట్టి నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరమణ, కోయి నాగార్జున, స్నేహితులు బంధువులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనంతోనే జ్ఞానం



కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివితేనే అన్ని విషయాలు తెలుసుకొని జ్ఞానం లభిస్తుందని కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ ను కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏం జరుగుతుంది అని తెలుసుకునే దానికి విశాలాంధ్ర బుక్ హౌస్ ద్వారా ప్రజలందరికీ తెలుసుకునేలా అన్ని రకాల పుస్తకాలను ఒక చోటకు చేర్చి పాఠకులకు అందిస్తుందన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రతి సంవత్సరం కందుకూరుకు రావడం జరుగుతుందని, కందుకూరుతో పాటు రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాలకు వెళుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విశాలాంధ్ర బుక్ హౌస్ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, విశాలాంధ్ర బుక్ హౌస్ నిర్వాహకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అతివేగంతో కారు ఆటోను, ద్విచక్రవాహాన్ని ఢీ కొట్టింది ఈ సంఘటనలో ఇరువురికి తీవ్ర గాయలు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది మండలంలోని దర్శి అద్దంకి రోడ్డులో పెద్ద ఉల్లగల్లు రెడ్డి నగర్ గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. తృటిలో పెను ప్రమాదం తప్పి ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. ముండ్లమూరు నుండి దర్శి వైపు అతివేగంగా వెళుతున్న ఏపీ 39 హెచ్‌యు 0558 కారు ఆటోను వెనకవైపు ఢీ కొట్టి, ఆటో వెనుక వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి వంకలోకి తీసుకువెళ్ళింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న శివకుమారి, ద్విచక్ర వాహనం చొడకుడు నాగేష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. అద్దంకి వైపు వెళ్లే ప్రయా ణికులు 108కి సమాచారం అందించారు.క్షత గాత్రులు ఇరువురి 108 వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్య శాలకు తరలించి చికిత్సలు అంది స్తున్నారు వంకలోకి తీసుకెళ్లిన కారు కింద ద్విచక్ర వాహనం నుజ్జు నుజ్జు అయ్యింది. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు అంటున్నారు.

## పాఠశాల తనిఖీ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలోని పలు పాఠశాలలను రాష్ట్ర చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ బత్తుల పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఆమే పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం మెనూ పిల్లల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. చీరాల, పేరాల మున్సిపల్ హైస్కూలలో స్టూడెంట్స్ రికార్డ్స్‌తో పాటు స్టోర్ రూమ్స్‌ను పరిశీలించి సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆఫ్ సెంట్స్, డ్రాపౌ ట్స్‌పై పాఠశాల హెచ్ఎంలు నిర్లక్ష్యంగా ఉన్నట్లు వెల్లడిం చారు. ప్రధానంగా స్టోర్ రూమ్‌లో బియ్యం నిల్వలకు సంబ ంధించి హెచ్చుతగ్గులు ఉన్నాయని ఈ రెండు అంశాలపై ఇరువురు పాఠశాలల హెచ్ఎంలకు నోటీసులు జారీ చెయ్య టం జరిగిందన్నారు. బాలల హక్కులకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్ఈఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ గోపికృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి రూ.16వేలు విరాళం



కందుకూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం దాతల నుంచి విరాళాలు అందుతున్నాయి. కందుకూరుకు చెందిన జివిఎన్ కన్స్ట్రక్షన్స్ అదినేత శ్రీ గుండవరపు నరసింహారావు, ధర్మపత్ని శారద 50 బస్తాల సిమెంటుకు 16వేల రూపాయలు విరాళం ట్రస్ట్ అద్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావుకు చెక్కు ద్వారా ఇవ్వడం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు తెలిపారు. ఆలయం మండపం నిర్మాణం పూర్తి అయిందని 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయ స్వామి వారి విగ్రహం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలోని హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లను పిలిపించి హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ఎంఈఎం ఎదుట హాజరు పరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం తెలియజే యాలని చెప్పారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రౌడీషీటర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాపురంలో గ్రామసభ




తాళ్లూరు, మేజర్‌న్యూస్: భూ రీసర్వేలో రైతుల పొలాల వివరాల్లో తప్పులు, సమస్యలు ఉంటే, వాటిని పరిష్కరించుకునేందుకే గ్రామసభలు నిర్వహిస్తునట్లు తహసీల్దారు కె.నాగలక్ష్మి తెలిపారు. మండలం మల్కాపురంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను ఈ గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం పొందవచ్చన్నారు. పలు సమస్యలపై 24 మంది రైతులు అధికా రులకు అర్జీలు అందచేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ షేక్ వలి, ఎంపీటీసీ ఎం.వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ కాశీం సైదా, రీసర్వే డీటీ ప్రశాంత్, వీఆ ర్వో నాగూర్ బి, గ్రామ సర్వేరు, సచి వాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చర్చి ముందు మద్యం షాపు వద్దని ధర్నా



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుండ్లాపల్లి పరిశ్రమకు వాడి నుంచి నాగులుప్పలపాడు వెళ్ళు మార్గంలో మద్యం షాపు తమ చర్చికి ఎదురుగా ఉందని ఆ విధంగా ఉండటం వలన మద్యం సేవించిన వారు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తారని కావున తమ మందిరంకు ఎదురుగా మద్యం షాపు నిర్వహించడం సబబు కాదని తక్షణమే ఇక్కడి నుంచి మద్యం షాపును తీసివేయాలని యాకోబు చర్చి పెద్దలు, స్థానికులు పారిశ్రామిక వాడ నుండి నాగులుప్పాల పాడు వెళ్ళు మార్గంలో ధర్నా నిర్వహించారు.

## విఆర్ఏ సుబ్బారావుకి ఎమ్మార్వో రవికుమార్ నివాళి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: మండలంలోని పూనూరు గ్రామ విఆర్ఏగా విధులు నిర్వర్తిస్తు సోమవారం రాత్రి 1:30ని.కు అనారోగ్యంతో మృతి చెం దారు. సుబ్బారావు మృతి విషయం తెలు సుకున్న గ్రామ కూటమి నాయకులు, యద్దనపూడి మండల తహసీల్దార్ కె.రవికుమార్, డిప్యూటి తహసీల్దార్ విష్ణు, మస్తాన్ రావు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్, స్థానిక కూటమి నాయకులు కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేలు అందజేసి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరితో పాటు సీనియర్ అసిస్టెంట్ టి.భాస్కరావు, వీఆర్వో వసంతరావు, యద్దనపూడి మండల విఆర్ఏ అసోసియేషన్ అధ్యక్షులు మేకా అశోక్ సుబ్బారావుకి నివాలర్పించారు.

# బాల్య వివాహ రహిత దేశంగా మార్పుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: బాల్య వివాహ రహిత దేశంగా మార్పుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు సిఫార్గ్ సంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్. బాల్య వివాహాలపై సుప్రీంకోర్టు చరిత్ర ఆత్మకు తీర్పు ఇవ్వబడింది అన్నారు. దేశంలో బాల్య వివాహాల పరిస్థితి భయంకరంగా ఉందని లెటర్ అండ్ స్పిరిట్ లో బాల్య వివాహ చట్టాన్ని అమలు చేయడం లేదని పేర్కొంటూ స్వచ్ఛంద సేవా సంస్థ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనము విచారించింది.బాల్య వివాహ రహిత భారతదేశం క్యాంపెయిన్ సభ్యులుగా ఉన్న ఎన్జీవో సేవా కార్యకర్త నిర్మల్ గోరానా దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు విచారించింది.బాల్యవివాహం పిల్లల హక్కులను దోచుకుంటుందని,బాల్య వివాహాలు జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే మైనర్ల స్వేచ్ఛ, సంకల్పాన్ని ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. బాల్య వివాహాలను అరికట్టడానికి బాల్య వివాహ



చట్టం కఠినంగా అమలు చేయడం కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 అమలు కోసం ప్రతి జిల్లాకు బాల్య వివాహ నిషేధ అధికారులను నియ మించాలని, నివారణ,రక్షణ, ప్రాసిక్యూషన్ వ్యూహం, సమాజ ఆధారిత విధానాన్ని అవలంబించాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్ర చూడ్, న్యాయ మూర్తులు పార్థివాల,మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాల్యవివాహాలు ప్రబలంగా ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా పాఠ్యాంశాలలో దాన్ని నివారణకు సంబంధించిన సమాచారాన్ని చేర్చాలని ఈ తీర్పులో పేర్కొంది. 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా మార్చటానికి వీలైనంత త్వరగా మార్గదర్శకత్వం అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ సర్వోన్నత న్యాయస్థానానికి సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ బాపట్ల, డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బడుగు కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. బాల్యవివాహాలపై పనిచే స్తున్న మనందరికీ ఇది చాలా ముఖ్యమైన తీర్పు అని, 2030 నాటికి బాల్యవివాహాలను అంతం చేయడానికి మనం దరం కలిసికట్టుగా కృషి చేయాలని, భారతదేశం లో బాల్యవివాహాలను అంతమొందించడా నికి కృషిలో భాగంగా సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కీలక భాగస్వామిగా ఉందని తెలియజేశారు. గౌరవనీయ సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి భారతదేశం బాల్య వివాహ రహిత దేశంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు.

## అజాగ్రత్తతోనే రోడ్డు ప్రమాదాలు



దర్శి, మేజర్‌న్యూస్: అజాగ్రత్త నిర్లక్ష్యం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, మీతి మీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడుపుట వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని దర్శి సిఐ వై.రామారావు అన్నారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడుపుతూ ఫోన్ మాట్లాడారాదని సిఐ రామారావు అన్నారు. వాహనాలలో పరిమితి మించి వాహనాలు ఎక్కించడం వలన, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడుపుట వలన ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉండాలని కోరారు. ప్రమాదాలు బారిన పడి ప్రాణాలు పొగట్టు కోవడం అనేది కేవలం ఆ జాగ్రత్త నిర్లక్ష్యం వలనే ని ఈ విషయం ను ప్రతి ఒక్కరు గమనించాలని సిఐ రామారావు కోరారు. అలా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహన చోదకులకు ట్రాఫిక్ రూల్స్ శ్రీరామ రక్ష అని సిఐ అన్నారు.

## ఏంఆర్‌పి ధరలకే మద్యం అమ్మకాలు జరగాలి: ఎక్సైజ్ సీఐ కె శ్రీనివాసరావు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, దర్శి నగర పంచాయతీలో 5 మద్యం షాపులు, దర్శి రూరల్ మండలంలో 4, కురిచేడు మండలంలో 3, దొనకొండ మండలంలో 3, ముండ్లమూరు మండలంలో 4, తాళ్ళూరు మండలంలో 4 మద్యం షాపులు ఏర్పాటు చేయడం జరిగిందని దర్శి ఎక్సైజ్ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. 5 మండలాలలోని అన్ని మద్యం షాపుల వద్ద ప్రభుత్వ నిబంధన మేరకు ఎం.ఆర్.పి ధరలకే మద్యం అమ్మబడునని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ కె.శ్రీనివాసరావు అన్నారు. ఎం.ఆర్.పి రేట్లకే మద్యం అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉదయం 10 గంట నుండి రాత్రి 10 గంటల వరకు మద్యం షాపు లు తెరచి అమ్మకాలు సాగించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని మద్యం షాపుల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దర్శి ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారానికి తానే స్వయంగా రంగంలోకి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పురపాలక సంఘ పరిధిలోని లోతట్టు ప్రాంతం అయిన 23 వ వార్డు మున్నం వారి పాలెం, గంగపుత్ర కాలనీ అధిక వర్షాల కారణంగా గృహాల మధ్య నిలిచిపోయిన వర్షపు నీటిని మోటార్ సైకిల్ పై వెళ్లి స్వయంగా పరిశీలించారు మున్సి పల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి.ప్రజలు పడు తున్న ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వర గా నీటిని తరలిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం సిబ్బంది, స్థానిక నాయకులతో నీటి తరలింపు సాధ్యాసాధ్యాలపై మాట్లాడారు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన అంటూ వ్యాధులు ప్రభులే అవ కాశం ఉన్నందున యాంటీ లార్వల్ పిచికారి చేయా లన్నారు. సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంగులూరులో పొలం పిలుస్తుంది

పంగులూరు, మేజర్ న్యూస్: రసాయన ఎరువులను తగ్గించి సహజ ఎరువులను ఉపయోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని చిన్నమ ల్లవరము , పంగులూరు గ్రామలలో పొలంపిలుస్తోంది సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో చిన్నమ ల్లవరం సర్పంచి చిలుకూరి రామయ్య ,పంగులూరు సర్పంచి గుడిపూడి రామారావు , ఏఈవో ప్రభాఖ రావు,రై తు సేవకేంద అధికారిని ఎంపీఈవో నవనీత, వీహెచ్ఏ అల్జేందర్, మార్కెటింగ్ శాఖ గంగాదర్ రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులను పరిశీలించిన తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక, అంబవరం రెవెన్యూ గ్రామాల సమీపంలో నిర్మాణంలో ఉన్న 244 బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే అదేవిధంగా 167బి మైదుకూరు సింగరాయకొండ జాతీయ రహదారులను మంగళవారం తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రేగులచెలక రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 244 నందు చేపడుతున్న ఎంజాయ్మెంట్ సర్వేను అదేవిధంగా బికెవి రహదారికి సంభందించి పెండింగులో ఉన్న భూసమస్యలపై ఆయా గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగులచెలక రెవెన్యూ పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని 244సర్వేనెంబర్ నందు అర్హులైన రైతులను గుర్తించడానికి ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహిస్తున్నామని రైతులు తమదగ్గర ఉన్న ఆధారాలను తెలపాలని అన్నారు. అనం



తరం అంబవరం గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేయనున్న జాతీయ రహదారి టోల్ గేట్ ప్రాంతాన్ని పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.మంజు నాధరెడ్డి, డిఐ రామ చంద్రప్రసాద్, మండల సర్వేయర్ రమణయ్య, రేగుల చెలక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, జి.వెం కట రామ రాజు, రెవెన్యూ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలంలో తొర్రగుడిపాడు,బండ్లమూడి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవారాలలో రోజు కు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. పచ్చి రొట్ట పైరుల వలన కలిగే ప్రయోజనాలు గురించి , పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసు కొంటే కలిగే ప్రయో జనాలు ,కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని సూచించారు. వరి మరియు కం ది పంటలను



పరిశీలించి పురు గులు మరియు తెగుళుపాటించ వలిసిన నివారణ పద్దతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు , మరియు రైతులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపుల నుండి అధిక వడ్డీలు అన్యాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డ్వాక్రా గ్రూపుల నుండి అధిక వడ్డీ వసూలు చేయటం అన్యాయమని మహిళలు మెప్మా కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఒంగోలు నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ మెప్మా అధికారులు డ్వాక్రా గ్రూపుల పట్ల అలసత్వం విడనాడాలి అన్నారు. బ్యాంకుకు గ్రూపుకు మధ్య ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పట్టి పట్టినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. యూనియన్ బ్యాంక్ కర్నూల్ రోడ్డు బ్రాంచ్ వారు డ్వాక్రా గ్రూపు మహిళ నుండి గత సంవత్సర కాలంగా గ్రూపు మహిళలకు ఇచ్చిన లోన్ కి అవసరానికి మించి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని తెలిపారు. అధిక వడ్డీ వసూలు ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య




క్రమంలో ఐద్వా ఒంగోలు నగర నాయకురాళ్ళు కే. రాజేశ్వరి, యస్.డి అమీరున్నీసా, సిఐటియు నాయకులు ఎస్‌డి. హుస్సేన్, డ్వాక్రా గ్రూపు మహిళలు వి.కోమలి, నాగలక్ష్మి, ఝాన్సీ, వి. లక్ష్మి, జి.శాంతకుమారి, వి.రమణమ్మ, శ్రీదేవి, వీరమ్మ, సరోజిని పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే ఎయిడ్స్ నియంత్రణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొన్ని దశాబ్దాలపైగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు గ్రామాల్లోని పొదుపు మహిళా సంఘాలు క్షేత్రస్థాయి వరకు కృషి చేయాలని నాగులప్పలపాడు వెలుగు డిఆర్డిఏ ఏపిఎం బత్తుల నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మీకు తెలుసా? ఐఈసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా బాపట్ల ప్రకాశం ఉమ్మడి జిల్లాల హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ హెల్ప్ చిన్న సంస్థ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో నాగులప్పలపాడు హెల్ప్‌టిఐ అవుట్రిచ్ వర్కర్ ఎం. మల్లే శ్వరి అధ్యక్షతన నాగులుప్పలపాడు మండలంలోని మహిళా సంఘాల మండల సమైక్య అధ్యక్షులకు వివోఎస్‌కు అవ గాహ




న కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు ఎన్ రామకృష్ణ, డి. అరుణ, డి. కవిత, హెల్ప్ టిఐ ఔట్రిచ్ వర్కర్ ఎం. మల్లేశ్వరి, పిఈలుఎం దివ్య, నాగలక్ష్మి, మండల సమైక్య అధ్యక్షులు వివోలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు



పంగులూరు, మేజర్‌న్యూస్: రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు మండల తాహసిల్దార్ నాగరాజరావు అన్నారు. మండలంలోని రేణింగవరం లో గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో మొత్తం 15 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు. పొలం అడంగల్ విస్తీర్ణంలో చేర్పులు మార్పుల కోసం 4, ఆన్లైన్లో నమోదు కోసం 4, ఫోటో మార్పు కోసం ఒకటి, పేరు మార్పు కోసం ఒకటి, కొనుగోలు మార్పు కోసం ఒక అర్జీ, ఎల్ పి ఎం కోసం నాలుగ అర్జీలు వచ్చాయని తాహసిల్దార్ నాగరాజరావు తెలిపారు. గ్రామసభల్లో వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితంగా పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి, వీఆర్వో సుమతి, మండల సర్వేయర్ , అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భూ అక్రమహదారులపై ఉక్కుపాదం మోపుతాం



పొదిలి, మేజర్‌న్యూస్: భూ అక్రమ దారులపై ఉక్కు పాదం మోపుతామని, ఇటీవల మాదిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ ఓంకార్ పై హత్యయత్నానికి పాల్పడిన ముద్దాయి పోలా రమేష్ ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పొదిలి సీ ఐ టివెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజలు ఎవరు కూడా తొందరపడి సరైన పత్రాలు లేకుండా భూములను కొని ఇబ్బందులు కొనితెచ్చు కోవద్దని హితవు పలికారు. మాజీ సర్పంచ్ ఓంకారపై కిరాయి హంతకులతో అత్యా యత్నం పాల్పడిన పోల రమేష్ కోసం గాలిస్తున్నామన్నారు. పొదిలి ఎక్కువగా భూదందాలు, డబుల్ రిజిస్ట్రేషన్ తది తర అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి వ్యక్తులపై సమాచారం అందిం చాలని, అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుం టామన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల రిలీఫ్ నిధులు పెంచాలి:నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద నమోదైన కేసుల్లో బాధితులకు 50 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం కేవలం రూ 5 కోట్ల రూపాయలు విడుదల చేసి చేతులు దులుపు కుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. ఎన్నికల కారణంగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో 9 నెలలుగా రిలీఫ్ గ్రాంటు రాలేదన్నారు. నిజానికి ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఏడు రోజుల్లో రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడి 5 నెలలవుతున్నా, ఎస్సీ ఎస్టీల రిలీఫ్ బిల్లుల మంజూరు చేయలేద న్నారు. తాను, మరికొందరు దళిత నాయకులు ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్‌ని, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబుని సెక్రెటేరి యట్లో కలిసి, ఎస్సీ ఎస్టీ కేసుల రిలీఫ్ బిల్లుల క్లియరెన్స్ కు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. రాష్ట్రంలో 50 కోట్ల రూపాయలు అవసరత ఉందని, మొదటగా 50 శాతం నిధులు అంటే 25 కోట్లు విడుదల చేస్తామని ఫైనాన్సు సెక్రటరీ పియుష్ కుమార్ హామీ ఇచ్చారన్నారు. కానీ కేవలం 10 శాతం నిధుల్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలు హత్య, అత్యాచారం, బలవన్మరణంకు గురైతే హతుల/మృతుల కుటుంబ సభ్యులకు, బాధితు లకు ఒక్కొక్కరికి 8 లక్షల 25 వేల రూపాయల రిలీఫ్ ఇవ్వాల్సి ఉందన్నారు. పల్నాడు జిల్లాకు కేవలం 5.41 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఈ మొత్తంతో ఏ ఒక్క (హత్య, అత్యాచారం, బలవన్మరణం) కేసులో కూడా రిలీఫ్ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిలీఫ్ నిధులు మంజూరు చేసినా, ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులు కావడంతో కూటమి ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితు లకు ఇవ్వాల్సిన 45 కోట్ల రూపాయల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని నీలం నాగేంద్రరావు కోరారు.




# చెస్ పోటీల్లో నారాయణ సిఓ, ఒలంపియాడ్ విద్యార్థులు సత్తా

– అభినందించిన ప్రిన్సిపల్ నాగూర్‌వలి –

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెస్ కాంపిటీషన్‌లో గెలుపొంది. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన స్థానిక లాయర్ పేట లోని నారాయణ సీఓ, ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు చెస్ కాంపిటేషన్‌లో జయకేతనం ఎగరవేశారు. అందుకుగాను ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి, ఎజిఎం పెద్దిరెడ్డి చెస్‌లో గెలుపొందిన కె. కౌశిక్, ఒలింపియాడ్, కె. రితిక, సీఓ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వలి మాట్లాడుతూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చదువులు మరియు ర్యాంకులుతో పాటు క్రీడల్లో కూడా తమదైన ముద్ర కలిగి ఉంటూ, విద్యా ర్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

# టీజేఆర్ నోరు అదుపులో పెట్టుకో : సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాపకం కోసం, రాష్ట్రహోం శాఖ మహిళా మంత్రి అనితపై మాజీ ఎమ్మెల్యే టి.జె.ఆర్ సుధాకర్ బాబు సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యాలయంలో చేసిన అనుచిత వ్యాఖ్య లు ఖండిస్తున్నట్లు మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. మంగళవారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు రాజకీయ జీవితమంతా అవినీతి, ఆక్రమణల మయమని, తాను ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదు సంవత్సరాల కాలంలో, సంతనూతలపాడు నియోజకవర్గంలో దళితులు, బడుగులు, నిరుపేదలు వద్ద నుండి వారికి ఇచ్చిన ప్రతి ఉద్యోగానికి లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేసి దోచుకున్నాడని, మల్లవరంలో పంట కాలవను ఆక్రమించి బిల్డింగులు కట్టారని, అలాంటి నీవు నీతులు మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని సుజన్ అన్నారు. సెల్ఫీలుకి పరిమితమవుతుందని మహిళా హోం మంత్రి అనితపై అవాకులు చవాకులు పేలితే, దేహశుద్ధి తో పాటుగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి ఎస్.నాయకులు ఎం. ప్రసాద్ మాదిగ, ఏసోబు మాదిగ, మోహన్ మాదిగ, సాంత్వన సేవా సమితి అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర యాదవ్‌కు ఒక్కసారి ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వండి :మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్‌కి ఒక్కసారి ముఖ్యమంత్రి అవకాశం ఇస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ఎలా ముందుంటుందో చేసి చూపిస్తారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. 78 ఏళ్లుగా రాజకీయంగా దగాపడ్డ ఓ బహుజ నులారా ఒక్కసారి ఆలోచించండి నిజమైన స్వాతంత్ర్యం మనకిరావాలి అంటే రామచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి అయితేనే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చి నట్లని, రాజకీయ పార్టీలు బీసీలకు పెద్దపీట వేసామని చెబుతారు తప్ప బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని ఎప్పుడైనా చేశారా మూడు, నాలుగుశాతంగా ఉన్న కులాలు ఆర్థికంగా సాంఘికంగా రాజకీ యంగా లబ్ధి పొందుతూ బహుజనులను తాత్కాలిక పథకాల ఆశ చూపి దగా చేస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర జనాభాలో 85శాతం ఉన్నా బహుజనులకు రాజ్యాధికారం రావాలని భారత చైతన్య యువజనపార్టీని స్థాపించి బహుజ నులకు నిజమైన రాజకీయ స్వాతంత్ర్యాన్ని కల్పించాలని ప్రయత్నం చేస్తున్న రామచంద్ర యాదవ్‌కి బహుజనులు సంపూర్ణ మద్దతు ప్రకటిం చాలన్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరిస్తాం:తహసీల్దార్





టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతాంగ సమస్య లపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఆంజనే యులు అన్నారు. మండల పరిధిలోని పొందూరు గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ పాల్గొని మాట్లాడారు. రైతుల భూ సమస్యని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో రైతుల వద్దకే వెళ్లి రీసర్వే లో ఏమైనా అక్రమాలు జరిగితే సరి చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని అర్జీలు ఇచ్చారు. ఈగ్రామానికి ప్రత్యేకత ఉందని పూర్తి స్థాయిలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించి రైతాంగ మన్ననలు పొందుతాని, అక్కడే ఉన్న రెవిన్యూ సిబ్బందికి టీమ్‌లుగా ఏర్పడి 20 రోజుల్లో వచ్చిన 100 అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పమిడి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు సుదర్శన్, టిడిపి నేతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉన్న ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ ఏవో బి. శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశముల మేరకు మండల పరిషత్ కార్యాలయం మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో భారీ వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా తీసుకొనవలసిన ముందస్తు చర్యల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకులు క్లీన్ చేయవలసిందిగాను, వైద్యాధికారుల సలహా మేరకు మంచినీటి యందు క్లోరినేషన్ టాబ్లెట్స్ వాడుకకు గాను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్యాధికారులు సూచించారు. ఈ సమావేశంలో బి. శ్రీనివాసులు, ఈఓఆర్డి వేణు, కొత్తపట్నం, ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారులు, పశువైద్యాధికారి మండల విద్యాశాఖ అధికారి, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్ సూపర్వైజర్, వైద్యాధికారి ఆయుష్ డిపార్ట్మెంట్, అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పొదిలి, మేజర్‌న్యూస్: కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టి నట్లయితే అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వరప్రసాద్ అన్నారు.మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. సందర్భంగా శాస్త్రవేత్త వరప్రసాద్ మాట్లాడుతూ కందిలో ఎక్కువగా వెర్రి తెగులు వస్తుంది.ఈ వైరస్ ఇరియోఫిడ్ నల్లి ద్వారా వ్యాప్తిస్తుందని చెప్పారు. దర్శి కెవికె సైంటిస్ట్ రమేష్ మాట్లాడుతూ కందిలో సస్యరక్షణ నివారణ గురించి తెలియజేశారు. కంది లో మారుకా మచ్చల పురుగు ఎక్కువగా వస్తుందని ఈ పురుగు ఆకులను పూతలను పిందెలను కాయలను అన్నింటిని గూడు చేసుకుని గూడు లోపలే ఉంటూ విత్తనాలను తిని కాయని డొల్ల చేస్తుందని తెలియజేశారు. దీని నివారణకు పంట 20 నుంచి 30 రోజుల వయసు ఉన్నప్పుడు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి అన్నారు. వ్యవసాయ ఉపసంచాలకులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతులు అందరూ సకాలంలో పురుగులు, తెగులలని గమనించి మండల వ్యవసాయాధికారి సలహాలు తీసుకుని సకాలంలో నివారణ చర్యలు చేయగలరని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారి జైనులుద్దిన్, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌలాలి, రైతులు పాల్గొన్నారు.